K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 196, పేజీలు - 09
శనివారం, అక్టోబర్ 14, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# 'పవర్' ఫుల్ తెలంగాణ



## ఉత్పత్తి, సరఫరాలో నంబర్ వన్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో గణనీయమైన పురోగాభివృద్ధి సాధించింది. రాష్ట్ర విభజన తర్వాత నుంచి పవర్ ఫుల్ తెలంగాణగా అవతరించింది. వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశ దిశలా వ్యాపించింది. ఉమ్మడి రాష్ట్రంలో అంటే 2014కు ముందు విద్యుత్ కోతలతో సహా అనేక సమస్యలను రాష్ట్రం ఎదుర్కొన్నది. ఆ తర్వాత తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టడమే కాకుండా విద్యుత్ కోతలను అధిగమించి మిగులు విద్యుత్ దశకు రాష్ట్రం చేరుకున్నది. అంతే కాకుండా వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తోంది.

### వ్యవసాయ విద్యుత్ వంద శాతం సబ్సిడీ

వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సబ్సిడీ ఇస్తుంది. ఇందుకు విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం ఏటారూ.36 వేల కోట్లు చెల్లిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 26.96 లక్షల వరకు ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం ఒక్కటే కావడం.. కరెంటు కోతలు, పవర్ హాలీడేలకు శాశ్వత ముగింపు ఇచ్చింది. రాష్ట్ర విభజన నాటికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 19.02 లక్షల కనెక్షన్లు ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 26 లక్షల వరకు పెరిగింది.

### 18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ సామర్థ్యం

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా మెరుగుపర్చింది. నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందిస్తోంది. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్రంలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే ఉండేది. ఇప్పుడు స్థాపిత సామర్థ్యం 18,453 మెగావాట్లకు పెరిగింది. ఇప్పుడు 16 వేల మెగావాట్లకు పైగా అందుబాటులోకి వచ్చింది.

6లో

# ఆపరేషన్ అజయ్

- ఇజ్రాయెల్ హమాస్ మధ్య కొనసాగుతున్న భీకర యుద్ధం
- భారతీయుల కోసం ఆపరేషన్ అజయ్ చేపట్టిన కేంద్రం
- ఇజ్రాయెల్ నుంచి ఢిల్లీ చేరిన తొలి విమానం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇజ్రాయెల్‌లో ప్రస్తుతం యుద్ధం భీకరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న వారిని తీసుకెళ్లేందుకు అన్ని దేశాలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారత్ కూడా ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది. ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఆపరేషన్ అజయ్‌ను చేపట్టిన భారత్ ఇందులో భాగంగానే 212 మందితో కూడిన మొదటి ఛార్టర్ ఫ్లైట్ ఢిల్లీకి చేరుకుంది. ఈ క్రమంలోనే స్వదేశానికి చేరుకున్న

6లో

# కొండగట్టు నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దించి అధికార పీఠంపైకి ఎక్కాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు సంబంధించి తీవ్ర కసరత్తు చేస్తున్న హస్తం పార్టీ, ఏ ఏ నియోజకవర్గాల నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై తర్జన భర్జన పడుతోంది.

6లో

# సుప్రీంలో తాత్కాలిక ఊరట

- క్వాష్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు వేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంలో మరోసారి వాయిదా పడింది. ఇప్పటికే ఈ అంశంపై ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం శుక్రవారం తుది తీర్పు వెల్లడికానుందని అంతా అనుకున్నారు కానీ మంగళవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమమని మొదటి నుంచి వాదిస్తోన్న టీడీపీ ముందు బెయిల్ పిటిషన్ వేయకుండా 17ఏపై పోరాటం చేస్తోంది. ఈ రూల్ కోర్టుల్లో నిలబడదని పోరాడుతూ వస్తోంది. ముందు ఈ పిటిషన్లను ఏసీబీ కోర్టు తర్వాత ఏపీ హైకోర్టు కొట్టేసింది. అంతరం



సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదించారు. ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ వాదించారు. 17ఎ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు, మరికొన్ని కేసుల్లో వచ్చిన తీర్పులను హరీష్ సాల్వే ప్రస్తావించారు.

**మొదటగా హరీష్ సాల్వే వాదనలు**

6లో

# తెలంగాణకు కొత్త ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు

- బదిలీ చేసిన చోట్ల కొత్త ఐఏఎస్, ఐపీఎస్‌ల నియామకం
- అసెంబ్లీ ఎన్నికల వేళ ఉత్తర్వులు ఇచ్చిన సీఎస్
- కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన జాబితాకు సీఎస్ ఆమోదం

6లో




# హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య

- బాధ్యతలు చేపట్టిన సీపీ సందీప్ శాండిల్య
- ఇప్పటివరకు వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ శాండిల్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ స్టేట్ పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్

6లో

# సందడిలో సడేమియా

- అధికారులను టార్గెట్ చేస్తున్న పార్టీలు
- ఈసీకి ఫిర్యాదుల వెల్లువ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చేసింది. నవంబరు 30న పోలింగ్, డిసెంబరు 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ 4 నాలుగు స్థానాలకు తప్పా మిగిలిన అన్నింటికి అభ్యర్థులను ప్రకటించారు. అధికార

6లో

# బూతులు మాట్లాడుతున్న నేతలకు పోలింగ్ బూతులో సమాధానం చెప్పండి

- గుంటూరులో కాసరనేని శత జయంతి వేడుకలు
- రాజకీయాలను చూస్తే అసహ్యం వేస్తోందన్న వెంకయ్య
- క్రిమినల్స్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపు




**గుంటూరు (ప్రశ్న న్యూస్)** ప్రస్తుత రాజకీయాలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి రాజకీయాలను చూస్తుంటే చీదర వేస్తుందని, కొందరు నాయకుల వ్యవహారం చూసి సిగ్గు పడాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. గుంటూరులో శుక్రవారం జరిగిన డాక్టర్ కాసరనేని సదాశివరావు శత జయంతి వేడుకల్లో వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదాశివరావు జీవిత విశేషాలపై ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

6లో

# తెలంగాణలో హ్యాట్రిక్ మాదే

- మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన మంత్రి కేటీఆర్
- అభ్యర్థుల ప్రకటన తర్వాత గాంధీ భవన్‌లో తన్నుకుంటారన్న కేటీఆర్
- బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని జోస్యం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వంద నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, సిరిసిల్ల, కామారెడ్డిల్లో తాను ప్రచారం చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులే లేరని అలాంటి పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపైనా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇక 110 పార్టీల్లో బీజేపీకి డిపాజిట్లు దక్కవని ఆ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. షర్మిల పోటీ చేసినా తమకేమీ నష్టం లేదని స్పష్టం చేశారు. ఇక చంద్రబాబు ఆరోగ్యంపై లోకేష్ చేసిన ట్వీట్‌పైనా కేటీఆర్ స్పందించారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం స్వతంత్రంగా పని చేస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలను సాధారణ బదిలీలుగానే చూస్తున్నట్లు కేటీఆర్ వ్యాఖ్యానించారు.

6లో

# కాంగ్రెస్‌కు పొన్నాల లక్ష్మయ్య గుడ్ బై

- త్వరలో బీఆర్ఎస్‌లో చేరిక.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు జనగామ అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న ఆయన, రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు.

6లో

# ప్రకృతి ఆరాధనే బతుకమ్మ పండగా

బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే ఒక పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడే తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ. దసరా ఉత్సవాలతో పాటు సమాంతరంగా తెలంగాణ మహిళలు ఎంతో విశిష్టతగా జరుపుకునేదే ఈ బతుకమ్మ పండుగ. సంస్కృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేసే భారత దేశంలో పండుగలకు విశిష్ట స్థానం ఉంది. అయితే కేవలం తెలంగాణలో మాత్రమే మహిళలు జరుపుకునే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ ఇక్కడి వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెపుతుంది ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలి పూలు పేరుతో ఎంగిలి కాని, వాడని పూలతో పేర్చిన బతుకమ్మ దుర్గాష్టమి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. ప్రకృతిలో లభించే ప్రతీ పూవును ఏరికోరి సేకరించి బతుకమ్మలను పేర్చి, వాటిని గృహాలు, వీధులు, ఆలయాల్లో ఉంచి వాటి చుట్టు తిరుగుతు పాటలు పాడుతు ఆడి పాడి ఎంతో ఆనందాన్ని అనుభవిస్తారు. గుమ్మడి పూలలోని పసుపు వర్ణపు దుద్దును గౌరీ దేవిగా భావించి అందులో పసుపు గౌరమ్మను నిల్పి సుందరంగా ముస్తాబు చేసిన బతుకమ్మ చుట్టు వయో బేధం లేకుండా మహిళలు, పిల్లలు బతుకమ్మ ఆడుతారు. తుమ్మెదా, రామచిలుక, రాచగుమ్మడి, చెలియా, ఉయ్యాల, కోల్, వరలో, కోయిలా, సందమామ వంటి వంత పదాలను ఉపయోగిస్తు పాడే పాటలు ప్రతి ఒక్కరిని పరవశింపజేస్తాయి. ఒక స్త్రీ పాట పాడగా మిగిలిన వాళ్ళంత వంత పాడటం బతుకమ్మ ఆట ప్రత్యేకత. అయితే ఈ బతుకమ్మ పాటలలో పురాణ, ఇతిహాస కథలు మొదలు తెలంగాణ వీరుల కథల వరకు వర్తమాన అంశాలకు చెందిన విషయాలను పాటల రూపంలో పాడుతుంటారు. గోధుమలు, పెసళ్ళు, బియ్యం, మినుములు, తదితర ధాన్యాలతో తయారు చేసిన పిండి వంటలను ప్రసాదంగా స్వీకరిస్తారు. సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ సమయంలో కనీసం అటు-ఇటు పదిరోజుల పాటు పండుగ సంబరాలతో ఊర్లు వాడలన్నీ కోలాహలతో నిండిపోయి ఉంటాయి. ఈ పండుగలలో అత్యంత ప్రాధాన్యత పొందింది బతుకమ్మ, దసరా పండగలు. అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. బతుకమ్మ పండగ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. రంగు రంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టు చప్పట్లు కొడుతు వలయంగా తిరుగుతు పాడే బతుకమ్మ పాటలు పాడతారు. ఎంగిలిపువ్వు బతుకమ్మ తో సద్దుల బతుకమ్మ వరకు దేని ప్రత్యేకత దానిదే. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుతో అహ్లాదకరంగా ఉంటాయి. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారని గత చరిత్ర వల్ల తెలుస్తుంది.



### తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో ముఖ్య ఘట్టాలు

మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరు అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి సిద్ధమవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజు బతుకమ్మలు పేర్చి ప్రతి సాయంత్రం వాటి చుట్టు తిరుగుతు ఆడి పాడతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు. అయితే చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా సేకరించి ఇంటిళ్ళపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి. ఈ పూలను జాగ్రత్తగా ఒక రాగి తాంబలంలో వలయాకారంగా, రంగులు మార్చుకుంటు పేరుస్తారు. ముందుగా తంగెడు ఆకులు, పూలతో తాంభాలంలో పేర్చుతారు, ఆపై తంగేడు పూల కట్టలను పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుక పూలను రంగులతో అద్ది వాడతారు. పేర్చడం అయ్యాక పైన పసుపుతో చేసిన గౌరి మాతను పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మను గృహంలోని పూజ గదిలో ఉంచి అగరొత్తులు వెలిగించి పూజిస్తారు. సాయంకాలం అందరు తమ తమ బతకమ్మలతో ఒక చోట చేరి వాటిని మధ్యలో పెట్టి వాటి చుట్టు తిరుగుతు పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడి పాడి బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆడవారు ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటు ఇంటి నుండి తీసుకు వచ్చిన సద్దులను ప్రసాదాలుగా పంచుకుంటారు. బతుకమ్మను ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి రంగరిస్తు మానవహారం ఏర్పరిచి పాటలు పాడుతారు. ఒకరు ముందుగా పాట మొదలుపెడితే మిగిలినవారు వారితో గొంతు కలుపుతు పాడుతారు. ఈ జానపద గీతాలు చుట్టు పక్కలు ప్రతిధ్వనిస్తు ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి. చీకటి పడుతుండగా స్త్రీలందరు ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువులలో ఊరేగింపుగా బయలుదేరి నిమ్మజ్జనం చేస్తారు.

### తొమ్మిది రోజుల బతుకమ్మ

- ఎంగిలి పూల బతుకమ్మ
- మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

### అటుకుల బతుకమ్మ

ఆశ్వయుజ శుద్ధ పాద్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

### ముద్దపప్పు బతుకమ్మ

ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.

### నానే బియ్యం బతుకమ్మ

నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.

### అట్ల బతుకమ్మ

అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు

### అలిగిన బతుకమ్మ

ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.

### వేపకాయల బతుకమ్మ

బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

### వెన్నముద్దల బతుకమ్మ

నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

### సద్దుల బతుకమ్మ

ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం.

### బతుకమ్మ సంబరాలు

తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు , శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.



**రవికుమార్ సంతోజు**
**భడంగ్ పేట్**

## ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు..!

**- జిల్లా చెకపోస్ట్ వద్ద పట్టుబడిన సుమారు రెండు లక్షలు..**



**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో భద్రాద్రిజిల్లా జూలూపాడు పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేస్తున్నారు అడుగడుగునా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా శుక్రవారం జూలూరుపాడు మండల పరిధిలోని వినోభానగర్ జిల్లా సరిహద్దు చెకపోస్ట్ వద్ద ఎస్సై పురుషోత్తం నిర్వహించిన వాహన తనిఖీల్లో సుమారు రెండు లక్షల నగదు పట్టుబడింది జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అశోక్ లేల్యాండ్ వాహనంలో సరైనా పత్రాలు లేని సుమారు రెండు లక్షల రూపాయల నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు డబ్బుతో పట్టుబడిన వ్యక్తి అశోక్ లేలాండ్ వాహనంలో జూలూరుపాడు నుంచి ఖమ్మం వెళుతున్న క్రమంలో వాహన తనిఖీలో సుమారు రెండు లక్షల నగదు పట్టుబడగా సరైన ధ్రువపత్రాలు లేనికారణంగా రెండు లక్షల రూపాయలను స్వాధీనం చేసుకొని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ కి తరలించి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఎనిమిది లక్షల రూపాయలు స్వాధీనం

**మియాపూర్** తెలంగాణ ఎన్నికల ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలలో భాగంగా మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాఫీజ్ పేట్ వద్ద మాదాపూర్ జోన్ ఎస్వోటీ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ నసందర్భంగా ఎనిమిది లక్షల అరవైమూడు వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసులకు నగదును అప్పజెప్పారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## నగరిలో తీవ్ర ఉద్రిక్తత

**చిత్తూరు** చిత్తూరు జిల్లా నగరి ఏరియా ఆసుపత్రి వద్ద టీడీపీ నగరి ఇన్ చార్జ్ గాలి భానుప్రకాష్ కారుపై వైసిపి కార్యకర్తలు దాడి చేసారు. ఆసుపత్రి వద్ద గాలి భాను కారును అడ్డుకున్న దాడి చెసారు. ఘటనలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. శుక్రవారం నాడు బలిజ సంఘం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి భాను వెళుతుంటే ఘటన జరిగింది. దాడితో అక్కడ ఉద్రిక్తత నెలకొంది

## ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలంటే మీడియా సహకారం అవసరం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**




**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** శాంతియుతంగా, పారదర్శకంగా జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సహకరించి సి-విజిల్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా ప్రజలకు సి విజిల్ యాప్ పై అవగాహన కల్పించాలని, జిల్లాలో ఎక్కడైనా అక్రమ మద్యం, డబ్బు, సరుకులు పంపిణీ, రవాణా జరిగినప్పుడు సామాన్య ప్రజలు సి విజిల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు మరియు ఫిర్యాదుదారు యొక్క సమాచారం గోప్యంగా ఉంచబడుతుంది. రూ.50 వేలకు మించి ఆధారాలు లేని సొమ్మును పరిశీలించి సీజ్ చేస్తామని తెలిపారు. 10 లక్షలకు పైబడిన సొమ్ముపై ఆదాయపన్ను శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.ఫోటో లేదా వీడియో ద్వారా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, అలాంటి సమాచారం మేరకు సమీపంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ ఆ ప్రాంతానికి చేరుకుని పంచనామా, వీడియోగ్రఫీ చేసి వాటిని సీజ్ చేసి వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో అప్పగిస్తామని తెలిపారు. . డబ్బుకు సంబంధించిన నోట్లను సరిగ్గా నమోదు చేయాలి మరియు వాటిని రవాణా చేసే వ్యక్తి సంతకం కూడా తీసుకోవాలి. అలాంటి వస్తువులు, డబ్బుకు సంబంధించిన అన్ని ఆధారాలు నిజంగా ఉంటే జిల్లా కమిటీకి అప్పీలు చేసుకునే విధంగా తెలియజేయాలని సూచించారు. ఏదైనా సమాచారం తెలియజేయాలని మరియు జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయాలనుకునే వారు కంట్రోల్ రూమ్ నంబర్ 1800 425 7620 లేదా 1950కి కాల్ చేయవచ్చు. జిల్లాలో 18 ఫ్లయింగ్ బృందాలు 24 గంటలూ పనిచేస్తాయని, నిఘా బృందాలు మరియు ఇతర బృందాలు నిరంతరం పనిచేస్తాయని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటును వినియోగించుకునేలా చూడాలని, ఈసారి కొత్త బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థి ఫొటో కూడా ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ డిప్యూటీ ఎలక్షన్ ఆఫీసర్ బీఎస్ లత, మాస్టర్ ట్రైనర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపిలో పలువురి చేరికలు

**మంథని,( ప్రశ్న న్యూస్)** మంథని నియోజక వర్గం సింగిరెడ్డి పల్లి కి చెందిన పలువురు మహిళలు,మహా మూత్తారం మండలం కన్నేపల్లి కి చెందిన పలువురు యువకులు శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారని పోతరవేని క్రాంతికుమార్ పెద్దపల్లి జిల్లాబీజేపీ అధికార ప్రతినిథి ఒక ప్రకటనలో తెలిపారు.





## రాబోయే రోజుల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలి

**- మండల పార్టీ అధ్యక్షుడు ఏ గోలపు శంకర్ గౌడ్**

**- వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య**



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజన నాయకుడు పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు గ్రామాలలోకి వెళ్లి ఓటర్ లిస్టు ఆధారంగా యాప్ లో అప్డేట్ చేయడానికి గ్రామ లీడర్లకు దిశా నిర్దేశం చేయడం జరిగింది పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోఇప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుండి అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత మన ప్రియతమ నాయకులది టిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలపై కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్. రైతుబంధు. రైతు బీమా. దళిత బంధు. బీసీ బందు. మైనారిటీ బందు. గృహలక్ష్మి అనేక పథకాలపై విస్తృతంగా ప్రజల ముందు ఉంచాలని ఈ విధంగా తెలియజేయడం జరిగింది. మంథని కి సూర్య పల్లె గ్రామం కూతవేటు దూరములో ఉన్నది అట్టి సూర్యపల్లె జనగలంతా వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయలేని కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ఓట్లకు వస్తదని సూరయపల్లి గ్రామ ప్రజలు నిలదీయాలని కోరారు. సూర్య పల్లె గ్రామానికి జనగలంతా వాగుపై బ్రిడ్జి తీసుకొచ్చిన ఘనత మన ప్రియతమ నాయకులు పుట్ట మదు ది. బి.ఆర్.ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధుని ఎమ్మెల్యేగా బారి మెజారిటీ తో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎగోలపు శంకర్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపధ్యక్షుడు వేల్పుల గట్టయ్య సర్పంచ్ భీముని పుష్ప - వెంకటస్వామి. ఎం పి టి సి చెరుకు తోట ఓదెలు సింగిల్విండ్ డైరెక్టర్ ఆకుల రాజబాబు గ్రామ శాఖ అధ్యక్షుడు కొరవేని శ్రీనివాస్ ఉపసర్పంచ్ రాజిరెడ్డి గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బరాబర్ బడులు నడుపుతాం

**- మేము సెలవులు ఇవ్వము.మా ఇష్టం**

**- నిద్రపోతున్న జిల్లా విద్యాధికారులు**

**- సెలవులు ఇవ్వకుంటే ఆందోళన చేస్తాం గురుదక్షిణ అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ**



**మంథని( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ చాలా దారుణంగా ఉంది, ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు అంతా ఇంతా కాదు, ప్రభుత్వము సెలవులు ప్రకటించినప్పటికీ కొన్ని ఆంధ్ర విద్యాసంస్థలు మరియు స్థానిక సంస్థలు బడులు నడుపుతున్నారు, విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు అని గురువులు బాధపడుతున్నారు ముఖ్యంగా మహిళల పండుగ అయినటువంటి దసరా బతుకమ్మల సంబరాల కోసం వారు తమ పుట్టింటికి ప్రతి సంవత్సరం వెళ్లి సరదాగా ఆనందంగా గడుపుతారు. కానీ ఈ ప్రైవేట్ బడుల వల్ల వాళ్లు తమ పుట్టింటికి వెళ్లలేని పరిస్థితి అని బాధపడుతున్నారు, పూర్తిగా ప్రైవేట్ విద్యాసంస్థల కనుసైగల్లోనే విద్యాధికారులు ఉన్నట్టుగా ఉన్నారు, వారి మౌనానికి కారణం ఏమైనా ముడుపులు ముట్టాయా లేక ప్రైవేట్ గురులవులకి ప్రభుత్వ గురువులకి ఈ తేడా ఎందుకు ప్రభుత్వ ఉద్యోగులకు సెలవులు ఇస్తూ ప్రైవేటు బడులు నడపడం ఏంటని గురువులు ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తున్నారు. వెంటనే జిల్లా విద్యా అధికారులు ప్రైవేట్ బాలులో తనిఖీలు చేసి వాటికి సెలవులు ఇవ్వాలని గోదక్షణ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ మహిళా అధ్యక్షురాలు మద్ది పద్మ డిమాండ్ చేశారు

## గోవా టు మల్లాపూర్ అక్రమ మద్యం



ఎల్ బి నగర్ (ప్రశ్న న్యూస్) గోవాకు చెందిన తక్కువ విలువ కలిగిన మద్యాన్ని అక్రమంగా రవాణా చేసి మల్లాపూర్ ప్రాంతంలో ఎక్కువ ధరకి అమ్ముతున్న వ్యక్తి ఇంటిపై దాడి చేసి 131 రాయల్ స్టాగ్ బాటిల్ల మద్యాన్ని పట్టుకున్న సరూర్నగర్ ఎక్సైజ్ అధికారులు.సరూర్ నగర్ డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ టి. రవీందర్ రావు సూచనల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ బి. హనుమంతరావు నేతృత్వంలో సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు,సిబ్బంది సమాచారం మేరకు దినేష్ గౌడిక్య నిందితుడి ఇంటి పై దాడి చేసి అతని వద్ద నుండి అక్రమ మద్యంతో పాటు లక్ష ఇరవై వేల రూపాయలను సరూర్నగర్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో సరూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్స్ ముజహిద్ సుతరి, ఇబ్రహీం పాషా, సామాజ, ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు పెంచాలి

## ప్రజల మధ్యలో ఉండాలి తలసాని.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆరెఎస్ సినియర్ నాయకులు, బోర్డు మాజీ సభ్యులు,కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితగెలుపుకు కృషి చేయడమే కాకుండా భారీ మెజారిటీతో విజయం సాధించాలన్నారుపశుసంవర్ధక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్. నిన్న మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.రేపటి ప్రచారంగురించి వ్యూహాలు రచిస్తున్నారు.ఈ సందర్భంగా బిఆరెఎస్ ఎన్నికల కార్యాచరణ ప్రణాళిక పై గులాబీ నేతలు మంత్రి తలసాని కీలక సూచనలు చేశారు.ప్రచారం మరింత ముమ్మరం చేయాలని, ముఖ్యనేతలంతా సమిష్టి కృషి చేసి దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్యనందితను గేలిపించుకోవాలన్నారు.అదిగాక సిఎం కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రత్యేకంగా ప్రజలకు తెలియజేయాలని,గత పదేళ్లల్లో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపెట్టిన ఘనత సిఎం కేసిఆర్ దే.గులాబీ జెండాను రెపరెపలాడించి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆరెఎస్ పార్టీ కి తిరుగులేదని చాటిచెప్పాలని మంత్రి తలసాని పిలుపు నిచ్చార.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీసభ్యులు లోక్ నాథ్, నళిని కిరణ్, పాండు యాదవ్, అనితా ప్రభాకర్,భాగ్యశ్రీ,శ్యాం కుమార్, బిఆరెఎస్ సినియర్ మహిళా నాయకులునివేదిత,ఆకుల హరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి సాక్షిగా విజయం కాంగ్రెస్ దే

- బిజెపి బిఆర్ఎస్ లను ఓడించండి
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాల్ రావ్, తూము చౌదరి



**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాల ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పార్టీ ఇందుకోసం అగ్రనేతలందరూ కలిసికట్టుగా శుక్రవారం పాల్వంచ జగన్నాధపురంలో ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చెపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మహిళలకు ప్రతీ నెల రూ. 2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కు గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ. 15 వేలు, వ్యవసాయ



కూలీలకు రూ. 12 వేలు, పంటకు రూ. 500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని వివరిస్తున్నారు. నెలకు రూ. 4 వేల పింఛన్, రూ. 10 లక్షల ఆరోగ్యబీమా, విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు నెలకొల్పుతామని చెబుతున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని, ఈసారి తమకు అధికారం ఇస్తే తప్పనిసరిగా హామీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, బ్లాక్ అధ్యక్షులు వీరయ్య చౌదరి, మైనార్టీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, బీసీ నాయకులు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, స్థానిక నాయకులు దేవేందర్, శ్రీను, కిషన్, రామా, మైనార్టీ నాయకులు గౌస్ భాయ్, అయూబ్ ఖాన్, సత్యనారాయణ, సతీష్, రాజు, మహేష్, నవీన్, వెంకటేశ్వరరెడ్డి , రామారావు, శ్రీశైలం, నాగేశ్వరరావు, నిరంజన్ రెడ్డి, శ్యామ్, నరేష్, పండు, ప్రవీణ్, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఒకే రోజు రెండు ఆత్మహత్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఒకే రోజు రెండు ఆత్మహత్యల ఘటనలు విషాదం నింపాయి. సికింద్రాబాద్ బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భవానీ నగర్ కాలనీకి చెందిన శ్రీకాంత్ చారి (42) అనే వ్యక్తి ఇద్దరు కుమార్తెలతోసహా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో స్థానికంగా విషాదం అలుముకుంది.బోయిన్పల్లికి చెందిన శ్రీకాంత్ చారి (42)కి భూదాన్ పోచంపల్లికి చెందిన అక్షయకు 11 ఏళ్ల కిందట వివాహం జరిగింది. శ్రీకాంత్సిల్వర్ పని చేస్తుండగా, వీరికి స్రవంతి (8), శ్రావ్య (7) అనే ఇద్దరు పిల్లలున్నారు. రోజూ మాదరిగానే కుటుంబ సభ్యులంతా గురువారం రాత్రి భోజనం చేసి నిద్రించారు. ఉదయం భార్య లేచి చూడగా, పిల్లలతోసహా శ్రీకాంత్ విగతజీవిగా పడి ఉన్నాడు. దీంతో ఆమె తన అత్త జయమ్మకు విషయం చెప్పింది.అయితే, దంపతుల మధ్య ఎప్పుడూ గొడవలు జరగలేదని స్థానికులు చెబుతున్నారు. భార్య అక్షయపైఅనుమానం వ్యక్తం చేస్తుండగా, కుటుంబ కలహాలు లేదా ఆర్థిక వ్యవహారాలే ఆత్మహత్యకు కారణమై ఉండొచ్చని అంటున్నారు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.క్లూస్ టీం ఆధారాలు సేకరించి, వీరు సైనైడ్ తీసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మృతుని భార్య అక్షయను ప్రశ్నించిన పోలీసులు మరింత లోతుగా విచారిస్తున్నారు.తమమధ్య ఎలాంటి తగాదాలు లేవని భార్య అక్షయ కన్నీరు మున్నీరుగా విలపించారు. రాత్రి భోజనాల తర్వాత అందరం ఒకే చోట నిద్రించామని, ఉదయం లేచి చూసేసరికి ఇలా జరిగిందని వాపోయారు. కొడుకు,మనవరాళ్ల చనిపోవడానికి కారణాలు తమకు తెలియడం లేదని తల్లి జయమ్మ విలపిస్తోంది. తమకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. అటు బోరబండలోనూ ఇదే తరహా ఘటన జరిగింది.బోరబండ పోలీస్ స్టేషన్ పరిధి రాజ్ నగర్ లో జ్యోతి అనే మహిళ తన ఇద్దరు కొడుకులను చంపి అనంతరం తానూ ఆత్మహత్యకు పాల్పడింది. కొడుకులు అర్జున్ (4), ఆదిత్య (2)లకు విషమిచ్చి చంపింది.

# 42 కోట్ల రూపాయలు పట్టివేత

- తెలంగాణకు తరలింపని అధికారులు అనుమానం

**బెంగళూరు** బెంగుళూరు సిటీ లో శుక్రవారం తెల్లవారుజామున 6 గంటలకు దాదాపు 42 కోట్ల రూపాయల నగదును అదాయపు పన్ను అధికారులు సీజ్ చేసారు. 22 బాక్సుల్లో వున్న 42 కోట్ల రూపాయలు సీజ్ అయ్యాయి. కేసు ఐటీ నుండి ఈడీకి మారింది. కాంగ్రెస్ నేత, కర్నాటక కాంట్రాక్టర్ల అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ అంబికాపతికి చెందిన నగదు గా నిర్ధారించారు. మొత్తం 50 కోట్లు..

ఇప్పటి కే 8 కోట్లు తెలంగాణ కు తరలించినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. లారీ లో 42 కోట్లు తరలిస్తున్నప్పుడు రైడ్ జరిగింది. తెలంగాణ లో ఓ ప్రముఖ పార్టీ కి 50 కోట్ల రూపాయలు తరలిస్తున్నట్టుగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు సమాచారం. బెంగుళూరు లోని బైరే సంద్ర ప్రాంతం లోని ఓ అపార్ట్మెంట్ కేంద్రంగా హవాల మనీ తరలింపు జరిగింది. తెలంగాణ ఎన్నికల కోసమేనని ఐటీ అధికారులు అనుమానానిస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి బడే నాగజ్యోతికి నిరసన సెగలు

**ములుగు** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి నిరసన సెగలు తగిలాయి. ములుగు గట్టమ్మను దర్శించుకొని మొదటిరోజు ఎన్నికల ప్రచారం ఆమె మొదలుపెట్టారు. ప్రేమ్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా స్థానికులు నిలదీసారు. తమ భూములు లాక్కున్నారని మహిళలు నిలదీసారు. తమ ఇండ్లు కూడా లాక్కుంటరా అని ప్రశ్నించారు. గెలిపిస్తే న్యాయం చేస్తామని బడే నాగజ్యోతి చెప్పడంతో స్థానికులు శాంతించారు.

## ఆంధ్రా ముసుగులో లీడర్లు వస్తున్నారు, నమ్మవద్దు



**కరీంనగర్** బిఆర్ఎస్ పార్టీ నే మా భవిష్యత్తు అని ప్రజలు నమ్ముతున్నారు. వ్యవసాయానికి పనికిరాని భూములు ఇప్పుడు కాళేశ్వరం నీటితో కలకలాడుతున్నాయి. కరువు నుండి అద్భుతమైన పంటలు పండే రోజులు వచ్చాయి. ఆంద్రా వాళ్ళు కాంగ్రెస్, బీజేపీ ముసుగుతో వచ్చి ఆంధ్రాలో కలపాలని చూస్తున్నారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. రేపు అధికారం ఢిల్లీ చేతిలో కాదు,కెసిఆర్ చేతిలో పెట్టాలి. తెలంగాణ యువత భవిష్యత్తు కెసిఆర్ కాపాడుతారు. మూడవసారి మమ్ములని గెలిపిస్తారు. ముడుసార్లు గెలిపించారు, నాలగవ సారి మరోక అవకాశం ఇవ్వండి ఇంకా అభివృద్ధి చేస్తాను. మానేరు రివర్ ఫ్రంట్ వస్తే ఇంకా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ పాలనలో వలసలు తగ్గిపోయాయి. ఆంధ్రా ముసుగులో లిడర్లు వస్తున్నారు, నమ్మవద్దు. యువత భవిష్యత్తు బాగుండాలంటే కెసిఆర్ రావాలి. కాంగ్రెస్ బిజెపి పాలకులు ఆంధ్రాలో కలుపుతారు. కరీంనగర్ ఇంకా అభివృద్ధి చెందాలంటే మరొక అవకాశం ఇవ్వండి. డబుల్ ఇంజన్ అంటే ముఖ్యమంత్రి కెసిఆర్, కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల ఉండాలి. పదమూడు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది. కెసిఆర్ లేని తెలంగాణ ని ఊహించుకొనే పరిస్థితి లేదు. కెసిఆర్ లేని తెలంగాణ అంటే నెర్రలు వారిన తెలంగాణ నే. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా ఉన్నవారికి ఓటు వేయవద్దు. భూ ఖబ్జా చేతుల్లోకి, మతతత్వ పార్టీ చేతుల్లోకి అధికారం పోవద్దు. 18 నుండి అందరం రంగంలోకి దిగుతాం. ఎన్నికలప్పుడు వచ్చిన వారిని నమ్మవద్దు. ఈటెల రాజేందర్ భయపడే హుజురాబాద్ లోనూ పోటీ చేస్తాను అంటున్నారు. ఈటెల రాజేందర్ బిజెపి పార్టీలో తన ఆధిపత్యం కొరకే మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ భీఫాం లు బిజెపి ఆఫీసులో,కాంగ్రెస్ ఆపిసులో బిజెపి పార్టీ భీఫాం తయ్యారు అవుతాయి. హైదరాబాదు సంపద కొల్లగొట్టడానికే వస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కి తెలంగాణ గురించి ఎందుకు. అటూ ఇటూ అయితే తెలంగాణ ఎత్తుకుపోవడానికి చూస్తున్నారు.బండిసంజయ్ గంజాయి ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. గంజాయిని ఎవరైనా ప్రోత్సహిస్తారా? కరీంనగర్ గంజాయి రహితంగా గా ఉండాలని సిపి గారికి ఇంతకు ముందే చెప్పామని అన్నారు. 2019 లో మాకు పేపర్లో అడ్స్ కి కూడా అవకాశం ఇవ్వలేదు...అప్పుడుకూడా సర్వేలు కాంగ్రెస్ కే అన్నారు,మేమే అధికారం లోకి వచ్చాం. సర్వేలన్నీ మాకే అనుకూలంగా ఉన్నాయి. కర్ణాటక లో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పరిపాలనలో విఫలం అయ్యింది. కర్ణాటక లో పథకాలు అమలు చెయడానికి ఇబ్బందులు పడుతున్నారు.. ఇక్కడ ఆరు గ్యారంటీలు ఏం ఇస్తారు. బిజెపి పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే అవకాశం లేదు... ఈటెల సీఎం ఎలా అవుతాడని ప్రశ్నించారు.

## మంత్రి వేములకు కవిత పరామర్శ

**హైదరాబాద్** మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృ మూర్తి మంజులమ్మ మృతి పట్ల ఎమ్మెల్సీ కవిత సంతాపం వ్యక్తం చేశారు. వేల్పూరు లోని నివాసంలో మంత్రి నీ పరామర్శించారు, మంజులమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు ..మంత్రి కుటుంబ సభ్యులను వోదార్చారు.



## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**విశాఖపట్నం** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం రాడిసన్ బ్లూ హోటల్ లో జరిగిన ఇండియన్ సైబర్ క్రైమ్ కి ఆర్డినేషన్ సెంటర్ -మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ఆధ్వర్యంలో 4బిష్త్ర రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైమ్ కి ఆర్డినేషన్ టీమ్ ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా జరుగుతున్న సైబర్ నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సమన్వయంతో పనిచేస్తూ సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి సంవత్సరం ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

అందులో భాగంగా నాలుగవ రీజనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జాయింట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ టీం వర్క్ షాప్ ను విశాఖపట్నం లో నిర్వహించినట్లు చెప్పారు. సైబర్ నేరగాళ్లకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక అంది పుచ్చుకుంటూ సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనాలన్నారు. ఎంహెచ్ఏ స్పెషల్ సెక్రటరీ శివగామి సుందరీ నందా ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ తున్న దీరును తెలిపి వాటిని సమన్వయంతో ఎలా ఎదుర్కొనాలో వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పూర్తి సమన్వయంతో సైబర్ నేరాలను అదుపు చేయాలని, సైబర్ నేర కేసులు మరింత సమర్థవంతంగా పరిశోధన చేసి సైబర్ నేరగాళ్లకు శిక్షలు పడేలా చేయాలన్నారు. అదే విధంగా పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితులకు అందేలా చేయాలని, మహిళలు, పిల్లలు సంబంధిత క్రైమ్ లకు పూర్తి అడ్డుకట్ట వేయాలన్నారు.ఈ వర్క్ షాప్ లో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ. రవి శంకర్ లతో పాటు ఏపీ, తమిళనాడు, కేరళ, ఒడిసాతో పాటు యూనియన్ టెరిటరీ లక్షదీప్ , అండమాన్ నికోబార్, పుదుచ్చేరి , జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర ఘరానా దొంగల ముఠా అరెస్టు





**తిరుపతి** తిరుపతి నగరంలో సంచలనం సృష్టించిన ఏటీఎం దొంగతనానికి పాల్పడిన అంతర్రాష్ట్ర హర్యానా గ్యాంగ్ దొంగల ముఠా అరెస్ట్ అయింది. నిందితులనుంచి 2 లక్షల రూపాయల నగదు, 2 లారీలు, ఒక ఈకో వా కారు, రెండు నాటు తుపాకులు, ఒక గ్యాస్ గన్, 21 కేజీల గంజాయి, ఒక గ్యాస్ సిలిండర్, ఒక ఆక్సిజన్ సిలిండర్ లు స్వాధీనం చేసుకున్ఆరు. ట్టుబడ్డ 6 మంది నిందితులు కరుడు గట్టిన హర్యానా కు చెందిన మేవాత్ గ్యాంగ్ నేరగాళ్లు గా గుర్తించారు. గత నెల 14.09.2023 వ తేదీన తెల్లవారు జామున 03:15 గంటలకు తిరుపతి రూరల్ మండలం, ధనలక్ష్మి నగర్, కెనరా బ్యాంక్ ఏటీఎం ను పగులకొట్టి 18,26,500/- రూపాయలను ముఠా దొంగిలించింది. జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ కేసును ఒక సవాలుగా తీసుకుని రెండు ప్రత్యేక బృందాలనుఏర్పాటు చేసి, తిరుపతి రూరల్ సిఐ సుబ్రమణ్యం రెడ్డి యొక్క బృందాన్ని ఢిల్లీ, హర్యానా రాష్ట్రాలకు, చంద్రగిరి సిఐ రాజశేఖర్ యొక్క బృందాన్ని చేసి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పంపడమైనదన్నారు. ఈ నేపథ్యంలో గురువారం నాడు నేరస్థుల ముందస్తు సమాచారము మేరకు తిరుపతి రూరల్ మండలము, గరుడాద్రి అపార్ట్మెంట్స్ ముందర సదరు నేరస్థుల కదలికలు ఉన్నాయని తెలిసి అక్కడ నిందితలను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు సద్దాం ఖాన్, వసీమ్, అర్షద్ ఖాన్, ముర్ సలీం, ఇర్షాద్ ఏ అఫ్సర్ ఖాన్, నసీరుద్దీన్ ఏ నస్రు గతంలో నిందితులు విజయనగరం, చింతామణి, చిక్కమగలూరు, తుమకూరు నగరాలలో ఏటీఎం నేరాలు చేసి తప్పించుకు తిరుగుతున్నట్లు తెలిసిందన్నారు. వీరు కర్ణాటక, తమిళ నాడు వంటి దక్షిణాది రాష్ట్రాలలో తక్కువ రేటుకు గంజాయిని కొనుక్కొని వారి స్వరాష్ట్రములో ఎక్కువ రేటుకు అమ్ముకునే నేరము కూడా చేస్తున్నారని తమ ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ కేసును చేదించి, దొంగలను అరెస్టు చేసి నగదు స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన చంద్రగిరి డిఎస్పీ యశ్వంత్, సీఐలు సుబ్రహ్మణ్యం రెడ్డి,రాజశేఖర్, ఎస్సైలు జగన్నాథరెడ్డి, నాగేంద్రబాబు, ఏఎస్ఐలు రాఘవ, రాము, మహేంద్ర రెడ్డి, హెచ్ సిలు విశ్వనాథం, కిషోర్ కుమార్, పిసీలు గౌస్ ఆరిఫ్, శ్రీనివాసులు, పురంధర్, ఎం ప్రసాద్, ప్రభాకర్, ఎల్బి ప్రసాద్, మునిరత్నం, కార్తీక్, రమణారావు, రాజా, ఎంఎల్ నాయుడు, సుధీర్ కుమార్ రెడ్డి, నాగార్జున లను జిల్లా ఎస్పిఅభినందించి ప్రశంసా పత్రాలను అందజేసి, రివార్డులను ప్రకటించారు.

## జగన్‌పై బండ్ల గణేష్ హాట్ కామెంట్స్

**హైదరాబాద్ :** జనసేన అధినేత గురించి ఏపీ సీఎం జగన్ చేసిన వ్యక్తిగత విమర్శలను బండ్ల గణేశ్ ఖండించారు. పవన్ కల్యాణ్ సమాజానికి ఉపయోగపడే మనిషని, ఆయనపై ఇలా వ్యక్తిగత విమర్శలు చేయడంసహేతుకం కాదంటూ ఒక వీడియోను విడుదల చేశారు. 'అందరికీ నమస్కారం.. నిన్నటి నుంచి మనసులో ఒకటే వేదన.. ఒకటే బాధ.. ఇప్పుడు కూడా మాట్లాడకపోతే.. నా బతుకు ఎందుకా? అని నాకేఅనిపిస్తుంది.. చిరాకు తెప్పిస్తోంది.. నిన్న సీఎం జగన్ నాకు ఇష్టమైన పవన్ కల్యాణ్ గురించి కొన్ని అభ్యంతరకరమైన మాటలు మాట్లాడారు. ఇవి నాకెంతో బాధ కలిగించాయి.. నేను కొన్ని దశాబ్దాల పాటు పవన్ కల్యాణ్ వెంట తిరిగాను. ఆయన వ్యక్తిత్వం గురించి నాకు బాగా తెలుసు. ఆయన చాలా నిజాయితీ పరుడు, నీతిమంతుడు. ఎవరు ఎలాంటి కష్టంలో 'నేనున్నా' అంటూ ముందుండి సాయ పడే భోళా మనిషి. ఇప్పుడు అలాంటి మనిషి గురించి మీరు (సీఎం జగన్) వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. జీవితంలో అందరికీ అప్పుడప్పుడు కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతుంటాయి. అవి కూడాఆయన ప్రమేయం లేకుండా జరిగినవే.. అని నేను భావిస్తున్నాను."పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితం గురించి పదే పదే మాట్లాడటం బాధగా ఉంది. మీకు విన్నవిస్తున్నాను. పవన్ సమాజం కోసంఉపయోగపడే మనిషి.. దేశం కోసం బతికే మనిషి. ఆయన స్వార్థం కోసం కానీ, స్వలాభం కోసం ఏనాడు పని చేయలేదు. ఆయన హాయిగా షూటింగ్‌లు చేసుకుని సూపర్ స్టార్ హోదాతో హాయిగా బతకండనినేను తరచూ చెబుతుండే వాడిని. కానీ ఆయన జనాల కోసం ఏదో ఒకటి చేయాలని రాజకీయాల్లోకి వచ్చారు. అన్నిటినీ సహిస్తూ తలవంచుకుని జనం కోసం జీవిస్తున్నాడు. . రాత్రి, పగలు కష్టపడి..సంపాదించిన డబ్బుని పార్టీకి, ప్రజలకు ధార పోస్తున్నాడు. ఆయనకు కులాభిమానం లేదు. అందరూ ఒక్కటే అని భావిస్తారు. ఒకవేళ ఆయనకే కులపిచ్చి ఉంటే నన్ను ఇంతలా ఆదరిస్తాడా? నన్నుఈస్థాయికి తీసుకొస్తాడా? నేను ఈ రోజు అనుభవిస్తుందంతా కూడా పవన్ కల్యాణ్ పెట్టిన భిక్షే. ఆయన చాలా మంచి వ్యక్తి సార్. దయచేసి తెలిసీ తెలియకుండా ఆయన మీద అబాండాలు వేయకండి. నేనుజన సేని మనిషిని, కార్యకర్తని ఏ మాత్రం కాదు. కేవలం ఆయనను ప్రేమించే వ్యక్తిని' అని ఈ వీడియోలో చెప్పుకొచ్చారు బండ్ల గణేశ్. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది

## చంద్రబాబుకు ముందస్తు బెయిల్

**హైదరాబాద్ :** అంగళ్లు కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన ఏపీ హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలన్న ఏపీ హైకోర్టు ఆదేశించింది. అంగళ్లూ కేసులో గురువారం వాదనలు ముగిసాయి.ఇవాళ మొదటి కేసుగానే దీనిపై తీర్పు వెలువడింది. గతంలో చంద్రబాబు అన్నమయ్య జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లే సమయంలో అంగళ్లు దగ్గర ఘర్షణలో ఉద్రిక్తత తలెత్తింది. చంద్రబాబుముందుగా చెప్పిన రూట్‌లో కాకుండా మరో దారిలో వెళ్లడమే ఈ గొడవలకు కారణమని కేసులు నమోదు చేశారు. రాళ్లదాడికి కారణాల విషయంపైనా కోర్టులో వాడివేడిగా వాదనలు జరిగాయి. సుదీర్ఘవాదనల తర్వాత ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ మంజూరైంది.ఈ కేసులో ఎ-1గా ఉన్నారు చంద్రబాబు. ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లే ఆరోజు ఘర్షణ జరిగిందని పోలీసులు ఆరోపించారు. ఆయనపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులో దాదాపు 179 మంది వరకూ ఉన్నారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారందరికీ ఇప్పటికే బెయిల్‌దొరికింది. ఇప్పుడు చంద్రబాబుకు కూడా ఊరట లభించింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది కోర్టు.

## ప్రజల ఆరోగ్యానికి జగనన్న భరోసా

**తిరుపతి** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రజల ఆరోగ్యానికి జగనన్న భరోసా ఇస్తుందని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.నగరపాల సంస్థ పరిధిలోని తాతానగర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ లో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, ఆరోగ్య సురక్ష క్యాంప్ ద్వారా ప్రజలకు ఆరోగ్యానికి జగనన్న భరోసా ఇస్తున్నారని తెలియజేశారు. నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ జగనన్న ఆరోగ్య సంస్థ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి టోకెన్ ఇచ్చి, ఆరోగ్య సురక్ష శిబిరానికి తీసుకువచ్చి వైద్యం అందిస్తున్నామని అన్నారు. అలాగే ఈరోజు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో సుమారు 1250 మంది చేస్తున్నారని అన్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశామని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష లో ప్రతి ఒక్కరు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్.వర్మ, ఆరోగ్య అధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సూపరింటెండెంట్ రవి, డ్యూటీ డాక్టర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు వున్నారు.

# భాష వాలంటీర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలి

**– సుజాత సాల్మన్ డిమాండ్**

**అరకులోయ** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం గిరిజన ప్రాంతంలో మాతృభాషలైన కొండదొర కొట్టియా పివిటీజి గిరిజన జాతుల విద్యార్థిని విద్యార్థులకు మాతృభాషలో విద్యాభ్యాసం చేయాలని సంకల్పంతో సర్వ శిక్ష అభియాన్ ద్వారా గిరిజన ప్రాంతం లో భాష వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. సుమారు 700 మంది గిరిజన యువతి యువకులు ఆయా పాఠశాలల్లో భాష వాలంటీర్ లుగా పనిచేస్తున్నారని ప్రభుత్వము 5వేల రూపాయలు గౌరవ వేతనంగా ఇస్తు శ్రమ దోపిడీ తప్ప ఇంకోటి కాదు అని సుజాత సాల్మన్ విమర్శించారు.గిరిజనుల వాడుక భాషలో విద్య నేర్పిస్తున్న భాష వాలంటీర్లు సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పనికి తగ్గ వేతనం 21 వేల రూపాయలు నెల వారి ఇవ్వాలని అలాగే ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిఆర్.టి ల మాదిరిగా భాష వాలంటీర్లను కూడా రెగ్యులర్ చేస్తూ ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. అనేక సార్లు వాలంటీర్లు డిమాండ్ చేస్తున్నప్పటికీ అధికారులు గానీఅధికార పార్టీ నాయకులు గాని స్పందించకపోవడం విడ్డూరంగా ఉంది.గత రెండు నెలలుగా జీతభత్యాలు లేక కుటుంబ పోషణకు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అధికారులు వెంటనే స్పందించి బకాయి ఉన్న రెండు నెలల గౌరవ వేతనం విడుదల చెయ్యాలని అలాగే రాబోయే మార్చి,ఏప్రియల్ నెలలకు కూడా బడ్జెట్ కేటయింపులు చేసి వెనుక బడిన గిరిజన విద్యార్థులకు మాతృ భాషలో భోధన చేస్తున్న వీరిని న్యాయం చెయ్యలని ఆమ్ ఆద్మీ పార్టీ అల్లూరి జిల్లా ఇంఛార్జి మొస్య సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అన్ని రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం కల్పించే విధంగా ఆమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుందని కాబటి ప్రతి ఒక్కరు ఒక్క అవకాశం తమకు ఇవ్వాలని మనవి చేశారు

# చంద్రబాబునాయిడు త్వరగా జైలు నుండి విడుదల కావాలి



ఎరిగేరి గ్రామములో శ్రీ పులిగట్టు ఆంజనేయ స్వామి, ని దర్శించుకుని చంద్రబాబు త్వరగా బయటకు రావాలని పూజలు నిర్వహించారు.. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చన్న బసప్ప దని,తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ ,తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు,టీడీపీ జిల్లా కార్యనిర్వాహకకార్యదర్శి కొట్రేష్ గౌడ్,మైనారిటీ నియోజకవర్గం సెల్ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, దమ్ములదిన్నె రమేష్ గౌడ్ ,బాపురం వెంకట్ రెడ్డి ,ఎఔెఈ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివమూర్తి ,డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్ ,మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్ ,హల్వి ఉసెని, ఎరిగేరి బసవరాజు, రమేష్, స్వామి గడిగే రమేష్,వీరేష్, బసప్ప,రంగస్వామి రామాజినేయులు, గోవిందు, డేవిడ్, ఈరన్న, హరి,సుధాకర్, బీమేష్, శ్రీను, అద్రయ్య, రమేష్,మూర్తి ఐటీడీపి మంజునాథ్, వీరేష్, ఉసెని తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ నేతల అరెస్టు

**తాడేపల్లి** సీఎం జగన్ క్యాంప్ ఆఫీసు ముట్టడికి తెలుగుదేశం నేతల పిలుపు మేరకు సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి టీడీపీ మాజీ ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, పిల్లి మాణిక్యాలరావు తదితరులు ప్రయత్నించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి పై అనుమానం వ్యక్తం చేస్తూ సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నం చేసారు. అప్రమత్తమమైన పోలీసులు వారిని అడ్డుకున్నారు. బుద్దా వెంకన్న, పిల్లి మాణిక్యరావును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు

## తిరుపతిలో పరుగులు తీసిన డబుల్ డెక్కర్ బస్సులు

**తిరుపతి** ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి శుక్రవారం ఈ బస్సు సర్వీసును ప్రారంభించారు. నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి బస్సు సర్వీసులు ప్రారంభమయ్యాయి. ఈ బస్సులో తిరుపతికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రయాణించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత మాట్లాడుతూ.. తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులతో పాటు స్థానికులకు డబుల్ డెక్కర్ బస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ బస్సులో ప్రయాణించే వారికి సరికొత్త అనుభూతి లభిస్తోందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా నగరపాలక సంస్థ పరిధిలో డబుల్ డెక్కర్ బస్సు సర్వీసు ప్రారంభించినట్లు చెప్పారు.

## శ్రీకాళహస్తి దేవాలయంలోకి పాము ప్రవేశం

**– భయాందోళనకు గురైన భక్తులు**

**శ్రీకాళహస్తి** తిరుపతి జిల్లా లోని శ్రీ కాళహస్తి లోని ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం నిత్యం వేలాదిమంది భక్తులు తో కిటకిట లాడుతూ ఉంటుంది,ఇటువంటి దేవాలయం లో శుక్రవారం ఉదయం గుడిలో ఒక పాము కనిపించడంతో భక్తులు భయాందోళన గురయ్యారు. కాసేపటి తర్వాత పాము బయటికి వెళ్లిపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు

# గాజులదిన్నె సంజీవయ్య సాగర్ పరిశీలించినజిల్లా కలెక్టర్



**కర్నూలు** కర్నూలు జిల్లా గోనేగండ్ల మండలం గాజులదిన్నే గ్రామం లోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శుక్రవారం పరిశీలించారు. ఆమె వెంట జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తాసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ డి ఈ లక్ష్మి కుమార్ తదితరులు వున్నారు.

# పార్టీలో అవమానాలు ఎదురయ్యాయి

**హైదరాబాద్** జనగామ టికెట్ తనకు ఇవ్వట్లేదని తెలుసుకున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన తాను.. నాలుగు దశాబ్దాల పాటు పార్టీ కోసం నిర్విరామంగా పనిచేశానని లేఖలో పేర్కొన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, 12 ఏళ్లు మంత్రిగా పనిచేసిన తనకు కాంగ్రెస్ పార్టీలో అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతకొన్ని రోజుల నుంచి జనాభా ప్రకారం బీసీలకు టికెట్లు ఇవ్వాలని హైకమాండ్ను పలుమార్లు రిక్వెస్ట్ చేశానని కానీ, తన మాటను పార్టీ పరిశీలనలో కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు.పది రోజుల క్రితం ఢిల్లీకి వచ్చి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ ఓ వేణుగోపాల్ను కలుద్దామని ప్రయత్నించినా.. కనీసం ఒక్క ఒక్క నిమిషం కూడా సమయం ఇవ్వకపోవడం దారుణమని అసహనాన్ని వ్యక్తం చేశారు. ఓ సీనియర్ నాయకుడికే పార్టీలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే.. కొత్త కేడర్, లీడర్ల పరిస్థితి ఏమిటో ఊహించుకోవాలని ఆయన ఖర్గేకు వివరించారు. జనగామ నియోజకవర్గంపై తనకు పూర్తిస్థాయిలో పట్టున్నప్పటికీ... కొంతమంది వ్యక్తులు తనకు టికెట్ రాకుండా అడ్డుకున్నారని స్పష్టం చేశారు. సర్వేల పేరిట టికెట్లలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు..

# జిల్లాలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధం నిషేధం 2013 చట్టం ను సక్రమంగా అమలు అయ్యేలా చూడాలి




**తిరుపతి** పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు, నిరోధం నిషేధం 2013 చట్టం ను ఖచ్చితంగా 100 శాతం అమలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పని చేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధనీ, నిషేధం 2013 చట్టం అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు పని చేసే అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో .. మహిళలపై జరిగే లైంగిక వేధింపులు, నిరోధం నిషేధం 2013 చట్టం గురించి అవగాహన కల్పిస్తూ ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు అయ్యేలా చూడాలని తెలిపారు. పనిచేసే ప్రదేశంలో మహిళల ప్రమేయం పెరగడం వలన లైంగిక వేధింపు కేసులు కూడా క్రమంగా పెరగడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ప్రభుత్వ, మరియు ప్రైవేటు కార్యాలయంలో ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేసేలా చూడాలని తెలిపారు. ఇంటర్నల్ ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు మహిళల సమస్యలకు పరిష్కారం చూపవచ్చని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో పని చేస్తున్న మహిళలకు లైంగిక వేధింపులు తలెత్తినప్పుడు ఎలా చెప్పాలి తెలియని పరిస్థితుల్లో ఉన్నప్పుడు అలాంటి వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు.

# అందరికీ ఆరోగ్యం అందించడం కోసమే జగనన్న సురక్ష

**గోనెగండ్ల :** అందరికీ ఆరోగ్యం అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.శుక్రవారం గోనెగండ్ల మండలం హెచ్.కైరవాడి గ్రామ సచివాలయం లో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట కె.చెన్నకేశవ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం సంపాదించే డబ్బులో ఎక్కువ శాతం ఆరోగ్యం కోసమే ఖర్చు అవుతుందని, అందుకే ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష అనే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశ, ఏఎన్ఎం ఇంటింటిని పరిశీలించి దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి ఓపి ఇచ్చి గ్రామాలలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వచ్చి ఆరోగ్య పరీక్ష చేసుకునేలా వారికి అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. క్యాంపులలో పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేయడంతో పాటు క్యాంపులలో నయం కాని జబ్బులకు ఆరోగ్య శ్రీ కింద నెట్వర్క్ ఆసుపత్రులకు పంపడం జరుగుతుందన్నారు.

అదేవిధంగా ఈ క్యాంపులలో డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగులో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను కూడా అందజేస్తామన్నారు. క్యాంపులో సమయంలో ఎవరైనా పనులకు వెళ్లి ఉంటే సాయంత్రం వచ్చి వారి ఆరోగ్య పరిస్థితులను క్యాంపులో అడిగి తెలుసుకోవచ్చన్నారు.ముఖ్యంగా ఈ క్యాంపుల్లో పిల్లలకు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం పట్ల ఆశ, ఏఎన్ఎం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవరెడ్డి మాట్లడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి అవసరమైన వైద్య సహాయం అందజేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.

ఇదే విధంగా గతంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా హెచ్.కైరవాడి గ్రామంలో పెద్ద ఎత్తున సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం కోసం విద్యార్థులకు మెరుగైన విద్యను అందజేయడం కోసం అమ్మ ఒడి, స్త్రీలకు చేయూత, నేతన్నలకు నేతన్న నేస్తం తదితర పథకాలను అందజేయడం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో భాగంగా వద్దే లక్ష్మమ్మ అనే వృద్ధ మహిళకు నిర్వహించిన బిపి పరీక్షను పరిశీలించి వైద్యులు ఇచ్చిన మందులను సరైన సమయంలో వేసుకొని ఆహారంలో కొంత ఉప్పు తగ్గించి తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ సదరు మహిళకు సూచించారు.

అదే విధంగా డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగులో భాగంగా చంద్రకాంతమ్మ అనే మహిళకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. తద నంతరం గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలు ప్రజలు తదితర రకరకాల అర్జీ పత్రాలను కలెక్ట, సబ్ కలెక్టర్ కి సమర్పించారు సమస్యలకు సంబంధిత అధికారులు అన్ని సమస్యలు తదితర అంశాలపై వచ్చిన తొందరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ ఆదేశించారుకార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామగిడ్డయ్య, గోనెగండ్ల తహశీల్దార్ ఎ.వేణుగోపాల్ శర్మ, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖను ఫ్యాక్షన్ నగరంగా మార్చారు

**విశాఖపట్నం** ప్రశాంతమైన విశాఖ నగరాన్ని విధ్వంస, ఫ్యాక్షన్ నగరంగా మార్చిన ఘనత వైసీపీ ప్రభు త్వానికే దక్కుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు.వైసీపీ నాయ కులు భూ దందాలకు పాల్పడుతున్నారనడానికి కూర్మన్నపాలెంలో జరిగిన సంఘటన ఉదా హరణం గా నిలుస్తోందని చెప్పారు.విశాఖను పరిపాలన రాజధాని అని చెప్పి రూ.45 వేల కోట్ల విలువైన భూము లను వైసీపీ నాయకులు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. కూర్మన్నపాలెంలో భూ దందాలో వైసీపీ లోని చోటా నాయకులు మాత్రమే బయటకు వచ్చారని, బడాబాబులు పేర్లు బయటకు రావాల్సి ఉంద ని, ఈ సంఘటనను జిల్లా కలెక్టర్ సుమోటోగా తీసుకుని విచారణ చేయాలని పల్లా శ్రీనివాసరావు డిమాం డ్ చేశారు. విశాఖ పరిసర ప్రాంతాల్లో ఉన్న భూములకు రక్షణ లేకుండా పోయిందని, విశాఖలో భూము లు కొనాలంటే భయపడే పరిస్థితిని వైసీపీ నెలకొల్పిందన్నారు.

# ఎమ్మెల్యేకు గజమాలతో సన్మానం



**తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామం నందు శుక్రవారం రోజున సచివాలయాల ప్రారంభోత్సవానికి మరియు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విచ్చేసిన పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి కు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గుంత దేవి మరియు విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు లు గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి మరో మారు గెలుపు కొరకు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మనోహర్, ఆంజనేయులు,రమణ,నాగరాజు,గోవిందు, రఘు,లాలు,రామన్న మరియు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వైకాపావి అర్థం లేని ఆరోపణలు

**విశాఖపట్నం :** ఎన్నికలు, పొత్తులపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రభావం తెలంగాణ ఎన్నికల మీద ఖచ్చితంగా ఉంటుందని అన్నారు.టీడీపీ, జనసేన, సీపీఐ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళతాయని చెప్పారు. బీజేపీ ఎంత వరకు కలిసి వస్తుందనేది కాలం నిర్ణయిస్తుందని తెలిపారు. వైసీపీకి ఇంటికి పంపించాలనే లక్ష్యంతో పని చేసే పార్టీలన్నీ కలుస్తాయన్నారు. జాతీయ పార్టీ అధి నాయకత్వం ఏమి చెబితే పురంధేశ్వరి అదే చేస్తారని.. వైసీపీవి అర్థం లేని ఆరోపణలు అని మండిపడ్డారు. విశాఖకు సీఎం జగన్ వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఓ దొంగ జీఓ విడుదల చేసిందని.. జీఓ ఇచ్చిన అధికారులు సిగ్గు పడాలన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం గుర్తురావడం హాస్యాస్పదంగా ఉందని గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఐపీఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్** తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారులు బదిలీలయ్యారు. నిజామాబాద్ సీపీగా కమలేశ్వర్, వరంగల్ సీపీగా అంబరీ కిషోర్ ఝా, సంగారెడ్డి జిల్లా ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా సింధూ శర్మ, నాగర్ కర్నూల్ ఎస్పీగా వైభవ్ గైక్వాడ్, సూర్యాపేట ఎస్పీగా రాహుల్ హెగ్డే, జగిత్యాల ఎస్పీ సంప్రీత్ సింగ్, మహబూబ్ నగర్ ఎస్పీ హర్ష వర్ధన్, జోగులాంబ గద్వాల్ ఎస్పీగా రితి రాజ్, భూపాల్ పల్లి ఎస్పీగా కారే కిరణ్, నారాయణపేట్ ఎస్పీగా యోగేష్, మహబూబాబాద్ ఎస్పీగా పాటిల్ సింగ్ లు బదిలీ అయ్యారు.

# పలువురు ఐఏఎస్‌లకు పోస్టింగులు

**హైదరాబాద్** తెలంగాణలో పలువురు ఐఏఎస్ లకు తాజాగా పోస్టింగ్ లు ఇచ్చారు. ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, ఎండోమెంట్స్ స్పెషల్ సీఎస్ గా సునీల్ శర్మ, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ గా జ్యోతిబుద్ధ ప్రకాష్, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా వాణీప్రసాద్, వాణిజ్యపన్నుల శాఖ కమిషనర్ గా క్రిస్టినా చొంగ్తు, రంగారెడ్డి కలెక్టర్ గా భారతి హోలికేరీ, మేడ్చల్ మల్కాజ్ గిరీ కలెక్టర్ గా గౌతమ్ పొట్రు, యాదద్రి భోనగిరి కలెక్టర్ గా హన్మంతు కొండిబా, నిర్మల్ కలెక్టర్ గా ఆశిష్ సంగ్వన్ లకు పోస్టింగ్లు ఇచ్చారు.

## అచ్చంపేట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను నాకే ఇవ్వాలి

**అచ్చంపేట** అచ్చంపేట నియోజకవర్గ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ తరపున అనునిత్యం సేవ చేస్తున్న తనకే పార్టీ ఎమ్మెల్యే టికెట్ ను కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి దుర్గేష్ విజ్ఞప్తి చేసారు. తనతో పాటు తమ తాత, తండ్రి మూడు తరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి తమ జీవితాలను అంకితంచేశామన్నారు .అలాంటి కుంటుంబానికి న్యాయం చేసేలా తనకు అచ్చంపేట్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని అయన విజ్ఞప్తి చేశారు.కాని పక్షంలో ప్రజల ఆకాంక్ష మేరకు రెబల్ గా బరిలో నిలిచేందుకు సిద్ధంగా ఉన్నామని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆయన ప్రకటించారు. గత రెండు దఫాలుగా అసెంబ్లీ టికెట్ పొంది ఓడిపోయిన చిక్కుడు వంశీకృష్ణకు మళ్ళీ టికెట్ కేటాయిస్తే కచ్చితంగా పార్టీ ఓటమి పాలవుతుందన్నారు. తరతరాలుగా పార్టీకి సేవ చేసినతాముకార్యకర్తలుగానే మిగిలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసందరఖాస్తుచేసుకున్నట్లు తెలిపారు.తాను గెలిచిన తరువాత ప్రభుత్వ నిధులే కాకుండా తన స్వంతంగా ప్రతీ మండలానికి రూ.2 కోట్లు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చెపడతా నని చెప్పారు. ఈ సమావేశంలో నచికేత్ శాస్త్రి, ఎర్ర రమేష్, టీ.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బడంగ్ పేట కార్పొరేషన్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ

**రంగారెడ్డి** ఈనెల 16న సాయంత్రం 4 గంటలకు బడంగ్ పేట కార్పొరేషన్ లోని క్రీడా మైదానంలో జరిగే భారీ బహిరంగ సభకు కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్ నాథ్ సింగ్ కు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడారు.

బూత్ స్థాయి నుంచి కనీసం 100 మంది వచ్చేలా ప్లాన్ చేయాలని బీజేపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మీర్పేట్, జల్ పల్లి, కందుకూర్, మహేశ్వరం, ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్ల నుంచి అధిక సంఖ్యలో పార్టీ అన్ని మోర్చాల నాయకులు, కార్యకర్తలు వచ్చేలా రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని డివిజన్ అధ్యక్షులకు అందెల సూచించారు.కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్ రాకతో మహేశ్వరం నియోజకవర్గంలో కమలం జెండా ఎగరటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ శ్రేణులు. బడంగ్ పేట కార్పొరేషన్ ముఖ్య నాయకులతో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కార్యాలయంలో ఇవాళ చర్చించారు బీజేపీ నేతలు.

# మంత్రి వేముల మాతృ మూర్తి మంజులమ్మకు కన్నీటి వీడ్కోలు

**వేల్పూర్** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ అంత్యక్రియలు శుక్రవారం వారి స్వగ్రామం వేల్పూర్ లో జరిగాయి. వేల సంఖ్యలో ప్రజలు వేముల కుటుంబం అభిమానులు అంత్యక్రియలకు హాజరయ్యారు. మంజులమ్మకు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్లో వేల్పూర్ కు వచ్చి మంజులమ్మ పార్థివ దేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు.

మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం మంజులమ్మ అంతిమ యాత్ర వేలాది మంది జనం మధ్య సాగింది. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, రాజ్య సభ సభ్యుడు జోగినపల్లి సంతోష్,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత,ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి,జీవన్ రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జజాల సురేందర్,హన్మంతు షిండే,షకీల్,పలువురు అధికారులు,రాష్ట్ర ప్రజాప్రతినిధుల,ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి పలువురు రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, ఎంపీ ధర్మపురి అరవింద్ తదితర ముఖ్య నాయకులు హాజరై నివాళి అర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వేముల, ఆయన కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. చిన్న పిల్లల వలె తల్లి పార్థివ దేహం వద్ద వెక్కెక్కి ఏడ్చిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. సీఎం కేసీఆర్ వేముల కుటుంబంతో ఉన్న ఆత్మీయతను మరోసారి చాటుకున్నారు. మంత్రి వేముల తండ్రి సురేందర్ రెడ్డి మృతి చెందినప్పుడు హాజరై కన్నీళ్లు పెట్టుకున్న కేసీఆర్ ..మంత్రి మాతృమూర్తాఇ మృతి చెందిన ఇప్పుడు సైతం వేల్పూరుకు వచ్చి వేముల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వేముల కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని చాటుకున్నారు.

## కోడికత్తి కేసు..
# జగన్ పిటిషన్ విచారణ వాయిదా

**అమరావతి** కోడికత్తి కేసులో సీఎం జగన్ పిటిషన్పై హైకోర్టులో విచారణ ఈ నెల 17కు వాయిదా పడింది. పిటిషన్కు నంబర్ ఇవ్వాలని రిజిస్ట్రీని న్యాయస్థానం ఆదేశించింది. విశాఖ విమానాశ్రయంలో తనపై కోడికత్తితో దాడి ఘటన కేసులో.. లోతైన దర్యాప్తు కోసం చేసిన అభ్యర్థనను ఎన్ఐఏ కోర్టు తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ సీఎం జగన్ హైకోర్టును ఆశ్రయించారు. కోడికత్తితో తనపై జరిగిన దాడిలో కుట్ర కోణం ఉందని, లోతైన దర్యాప్తు జరపాలని విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో (సాక్షుల విచారణకు షెడ్యూల్ ప్రకటించి, వాంగ్మూలాల నమోదు దశలో) జగన్ పిటిషన్ వేశారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే ఎన్ఐఏ అభియోగపత్రం దాఖలు చేసిందని పేర్కొన్నారు. నిందితుడు శ్రీనివాసరావుకు నేర చరిత్ర ఉన్నా ఆ విషయాన్ని పట్టించుకోకుండా క్యాంటీన్ నిర్వాహకుడు విధుల్లోకి తీసుకున్నారన్నారు. కుట్ర కోణం తేల్చేందుకు మరింత లోతైన విచారణ జరపాలని కోరారు. ఎన్ఐఏ కోర్టు జులై 25న ఈ పిటిషన్ను కొట్టివేయడంతో జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది..

# టీడీపీ దీక్షలు ఆపేదిలేదు

**బనగానపల్లె** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని వ్యక్తిగా పేరుగాంచారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడు విడుదల అయ్యేవరకు దీక్షలను ఆపేది లేదని టీడీపీ నాయకులు తెలిపారు.చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు నిరసనగా కర్నూలు నగరంలో భారీ శాంతిర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలిపారు.వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.

# తెలుగు యువత దీక్షలు

**పాలకొల్లు** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో 30వ రోజు నిరాహార దీక్షాశిబిరంలో చంద్రబాబు అక్రమ అరెస్టుపై మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేసిన తెలుగు యువత. ఈ కార్యక్రమంలో నిమ్మల రామానాయుడు ,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 300 కోట్లు ఖర్చుపెట్టి 2.17 లక్షల మందికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా చంద్రబాబు శిక్షణ ఇస్తే, నేడు 300 కోట్లు ఖర్చుపెట్టి విశాఖలో విలాసవంతమైన ప్యాలెస్ ను జగన్ నిర్మించుకున్నాడన్నారు..సంవత్సరానికి 5 లక్షల చొప్పున 5 సంవత్సరాలలో 25 లక్షల ఇళ్ళు కడతానని మేనిఫెస్టోలో పెట్టి నేడు పేదలను మోసం చేసిన వ్యక్తి జగన్ అనిఅన్నరు. జగన్ పాలనలో కట్టిన ఇల్లు లేదు, బిల్లు లేదు, ఆఖరికి ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళు కూడా ఇవ్వలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి పాలకొల్లు తెలుగు యువత మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా పదాధికారుల సమావేశం

**కాకినాడ** భారతీయ జనతాపార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు పార్టీ జిల్లా పదాధికారులు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్చార్జ్ కాశీ విశ్వనాధరాజు పిలుపునిచ్చారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలో గల శ్రీ కన్వెన్షన్ హాలులో బిజెపి జిల్లా పదాధికారుల సమావేశం జరిగింది. బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్చార్జ్ కాశీ విశ్వనాధరాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పూర్వ అధ్యక్షులు, నర్సాపురం పార్లమేంట్ ఇన్ చార్జ్ యెనిమిరెడ్డి మాలకొండయ్య, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విశ్వనాధపల్లి శ్రీనివాసరాజు, తుమ్మల పద్మజ వేదికను అలంకరించారు. సభకు అధ్యక్షత వహించిన బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్కుమార్ నూతనంగా నియమించబడిన పార్టీ జిల్లా పదాధికారులను సభకు పరిచయం చేసారు. ముఖ్యఅతిథిగా పాల్గోన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్చార్జ్ కాశీ విశ్వనాధరాజు మాట్లాడుతూ పార్టీ జిల్లా పదాధికారులు మండలాల వారీగా పార్టీ పటిష్టవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు, రానున్న 8 రోజుల కాలవ్యవధిలో బూత్ కమిటీల నియామకం, మండల కమిటీల నియామకం చేపట్టాలని దిశానిర్దేశనం చేసారు.

# వైకాపా ర్యాలీ

**గూడూరు** గూడూరు పట్టణంలో పలుమార్గాల మీదుగా వైసిపి నాయకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక సంయుక్త నగర్ లో సమావేశం నిర్వహించారు . నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైసీపీ నాయకులు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ ను సన్మానించారు . ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తాను వైసిపి పార్టీలో చేరిన నాటి నుండి అంకితభావంతో పార్టీ కోసం పని చేసుకుంటూ ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు . వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవకాశాలు గౌరవం కల్పించాలని ఆ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి విప్ గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# క్రైస్తవ ఆస్తులను కాపాడాలి

**కాకినాడ** క్రైస్తవ ఆస్తులను పరిరక్షించాలని కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలో షిప్, కాకినాడ జిల్లా ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్, కాకినాడ జిల్లా క్రైస్తవ ప్రముఖులు డిమాండ్ చేసారు. కాకినాడ సి.బి.ఎం. స్కూల్ సెంటర్ వద్ద జిల్లా క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనను నిర్వహించారు.ప్రముఖ క్రైస్తవ సంఘం నాయకులు యేల్చూరి పాపారావు, ఎం.ఎస్. విలియమ్స్, తూర్పుగోదావరి జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు దొమ్మేటి సాగర్, ఆంధ్ర రాష్ట్ర పాస్టర్ ఫెలోషిప్ సెక్రటరీ డేనియల్ పాల్, ఆంధ్రా రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు జోసెఫ్ బెన్నీ, ఎ.ఐ.సి.సి. జిల్లా అధ్యక్షులు రిక్కీ గూటం, కాకినాడ రీజన్ పాస్ట్ ఫెలోషిప్ అధ్యక్షులు పరిమి ఇసాక్. సి.వై.ఎఫ్. డైరెక్టర్ మూర్తిరాజులు మాట్లాడుతూ క్రైస్తవ మినిస్ట్రీస్ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అక్రమంగా నిర్మించిన కట్టాడాలను తొలగించాలని డిమాండ్ చేసారు క్రైస్తవ ప్రముఖులు పాస్టర్లు అంతా ర్యాలీగా సి.బి.ఎం. కాంపౌండ్లో నిర్మించిన మందిరం వరకు ప్ల-కార్డులను పట్టుకుని ప్రదర్శనగా వచ్చారు. ఈసందర్భంగా క్రైస్తవ ప్రముఖులు మాట్లాడుతూ క్రైస్తవ మినిస్ట్రీరిస్ ఆస్తుల అక్రమాలపై సి.ఎం. జగన్మోహన్ రెడ్డికి పాస్టర్స్ ఫెలోషిప్, ఎ.ఐ.సి.సి. క్రైస్తవ సంఘాల తరపున పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ సంఘాల అధ్యక్షులు పాస్టర్ వరప్రసాద్, ఆకుమర్తి శ్యామ్యూల్, అరుణ్కుమార్, సెమినెరీ నాయకులు ఇమాన్యుయల్, ప్రిన్సిపాల్ రంజిత్, దేవసహాయం, పాస్టర్ ఫెలోషిప్ నాయకులు మెండి రాజు నెహెమియా, డానియల్, రత్నబాబు, శైలేష్ పాల్, కాకినాడ నగరంలోని పాస్టర్స్ ఎల్.ఇ.ఎఫ్. పాస్టర్ సత్యం, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘం నాయకులు క్రైస్తవ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వోటర్ జాబితాను సరిచూసుకోవాలి

**గూడూరు** గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో గూడూరు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ తర్వాత నూతన ఓటర్ లిస్టు వస్తాయని వాటిని తీసుకొని యూనిట్ మరియు క్లస్టర్ మరియు పార్టీ అధ్యక్షులు లిస్టు భారీగా ఓటర్లను వెరిఫై చేయాలని ఓటర్ లిస్టులో పేర్లు లేని వారిని గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు . ఎన్నికలు ఏ సమయంలో రావచ్చని పార్టీ శ్రేణులు అందరూ కష్టపడి పని చేసి ఎన్నికల్లో విజయం సాధించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కిరణ్ కుమార్ మధుసూదన్ రెడ్డి భాస్కర్ రెడ్డి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు .

## వేతన సవరణ సంఘం ఏర్పాటు హర్షణీయం

**జగిత్యాల :** ఎన్నికల కోడ్ రాక ముందే ఉద్యోగులు,పెన్షనర్ల కోసం వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల,పెన్షనర్ల పట్ల ప్రభుత్వంకు ఉన్న నిబద్ధత,స్నేహ పూర్వక చొరవకు నిదర్శనం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఏర్పాటు అన్నారు.కాగా తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి 18 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని,రావాల్సిన డి.ఏ.లు మంజూరు చేయాలని కోరామన్నారు.

## స్కాలర్ స్కూల్లో ఘనంగా
# విజయదశమి సంబరాలు

**- ఉత్తమ లక్షణాలు ఉన్నత బోధతో నే...**



**నందికొట్కూర్ :** విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం నందికొట్కూర్ పట్టణంలోని స్కాలర్ స్కూల్లో ఘనంగా విజయదశ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ పి కిషోర్ హాజరై స్కాలర్ స్కూల్ విద్యార్థినీయుల నవదుర్గల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుని అత్యంత ఆనందోత్సవంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలర్ స్కూల్ యాజమాన్యం విద్యతోపాటు సాంస్కృతి ఆధ్యాత్మిక మరియు క్రీడలలో ప్రాధాన్యతనించి విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ లక్షణాలతో ఉన్నత విద్యా బోధన కు ప్రాధాన్యత నించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సంతోషాన్ని ఇచ్చే విధంగా స్కాలర్ స్కూల్ ప్రతిభ చాటుకోవడలో ప్రక్కే ప్రత్యేక గుర్తింపు పొందింది అన్నారు.ఈ కార్యక్రమంలో స్కాలర్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ మరియు డైరెక్టర్ కాలూరు శివప్రసాద్ నంది కాలేజే ప్రిన్సిపల్ శ్రీకాంత్ ,విజ్జి మరియు స్టాఫ్ పాల్గొన్నారు.

# శమీ వృక్ష వద్ద దసరా ఉత్సవాల ఏర్పాటుపై పరిశీలన

**- మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి**



**నందికొట్కూర్ :** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలకు జమ్మి చెట్టు ( శమీ వృక్షం) దగ్గర ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి కమిషనర్ పి.కిషోర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఏడాది మున్సిపాలిటీ తరపున దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్టు ( శమీ వృక్షం) దగ్గర ఉత్సవాలు నిర్వహణ మరియు ఏర్పాట్ల విషయమై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ నాయబ్ రసూల్ , దసరా ఉత్సవ కమిటీ పెద్దలు బిటెక్ రాజు, బద్దుల శ్రీధర్ , బద్దుల శ్రీకాంత్ , రంగారెడ్డి, కాళ్ళూరి శివప్రసాద్ , శ్రీకాంత్ గౌడ్ , వెంకటేశ్వర రెడ్డి , దేశెట్టి శ్రీనివాసులు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి ముత్యాలమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**చిల్లకూరు** : ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు దేవస్థానం ఈవో నవీన్ కుమార్ తెలిపారు . తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కరపత్రాలను దేవస్థానం పాలకమండలి చైర్పర్సన్ ఇంద్రసేనారెడ్డి మరియు సభ్యులు విడుదల చేశారు . అదేవిధంగా కలవ కొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కరపత్రాలను దేవస్థానం పాలకమండలి చైర్మన్ ఆనంద్ మరియు సభ్యులు విడుదల చేశారు .ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం మరియు కలవ కొండ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి కరపత్రాలను విడుదల చేసిన అనంతరం దేవస్థానాల ఈవో నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు వివిధ రకాల అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారని భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు అదే విధంగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం అభిషేకాలు రాత్రి ప్రాకార ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . భక్తులు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు .

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని యాగంటి క్షేత్రానికి 12 కిలోమీటర్ల పాదయాత్ర...

**- శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీసీ ఇందిరా రెడ్డి**

**నంద్యాల** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా "బాబుతో నేను సైతం" అనే నినాదంతో బాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని బీసీ ఇందిరా రెడ్డి మరియు మహిళలు,నాయకులు,యువకులతో కలిసి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి యాగంటి పుణ్యక్షేత్రం వరకు దాదాపుగా 12 కిలోమీటర్లు పాదయాత్రను కొనసాగించారు. అనంతరం శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు..

## సిగరేట్ షేర్ చేసుకోలేదని స్నేహితుడి దారుణహత్య

**ఉదయ్‌పూర్:** మద్యం మత్తులో తామ ఎంతటి దారుణానికి పాల్పడుతున్నారో తెలియలేదు. స్నేహితుడిని పొడిచి చంపారు. సిగరేట్ షేర్ చేసుకోలేదనే చిన్న కారణంతో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో చోటు చేసుకుంది.ఈ కేసులో ప్రధాన నిందితుడు జై అలియాస్ జితేంద్రను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడు రోహిత్, అతని స్నేమితులు జై, సుమిత్ సింగ్‌లతో కలిసి మద్యం సేవించాడు. రోహిత్ సిగరేట్ తాగే సమయంలో తమకు ఇవ్వాల్సిందిగా జై కోరాడు. రోహిత్ ఇవ్వకపోవడంతో జై, సుమిత్ ఇద్దరు కలిసి దాడి చేసి కత్తితో పొడిచి చంపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రోహిత్ మరణించాడు. దాడి తర్వాత ఇద్దరు నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. ఆ ప్రాంతంలో లభించిన సీసీటీవీ ఫుటేజీలో నిందితుడు కత్తితో దాడి చేసిన తర్వాత హడావుడిగా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. హత్యలో ఇద్దరు నిందితుల ప్రయేయాన్ని సీసీటీవీలో రికార్డైన విజువల్స్ సూచిస్తున్నాయని పోలీసులు తెలిపారు. కొంతదూరం పారిపోయి, పడిపోయిన తమ సెల్ ఫోన్లు తీసుకోవడానికి వచ్చిన సమయంలో ఇద్దరు నిందితులు కెమెరాకు చిక్కారని పోలీసులు వెల్లడించారు. పారిపోయిన రెండో నిందితుడి కోసం పోలీసులు వేట కొనసాగిస్తున్నారు.

# చంద్రబాబుకు వైద్య పరీక్షలు

**రాజమండ్రి :** రాజమండ్రి సెంట్రల్ జైలుకి వైద్య బృందం చేరుకుంది. డీహైడ్రేషన్, స్కిన్ అలర్జీతో బాధపడుతున్న చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేశారు. జైలు సూపరింటెండెంట్ అనుమతితో ఈ పరీక్షలు నిర్వహించారు. డెర్మటాలజీ డాక్టర్ల సలహాతో చంద్రబాబు మెనూలో కొన్ని మార్పులు చేశారు. చంద్రబాబు ఆరోగ్యంగానే ఉన్నారన్న డాక్టర్లు తెలిపారు. 34 రోజులుగా చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులోనే ఉంటున్నారు. స్కిల్ స్కామ్ కేసులో అరెస్టయి 34 రోజులుగా జైల్లో ఉంటున్న చంద్రబాబు.. వాతావరణ మార్పులవల్ల ఇటీవల డీహైడ్రేషన్‌కు గురి కాగా.. ఆయనకు చికిత్స అందించారు. తాజాగా బాబుకు స్కిన్ అలర్జీ కూడా రావడంతో జైలు అధికారులు అప్రమత్తమయ్యారు. సెంట్రల్ జైలుకు వెళ్లిన డెర్మటాలజిస్టులు డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ సునీత దేవి వైద్య పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా.. చంద్రబాబు ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి జైల్లోనే ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసినట్లు జైలు అధికారులు తెలిపారు. తీవ్రమైన ఎండ వేడిమి, ఉక్కపోత కారణంగా టీడీపీ అధినేత చంద్రబాబుకి స్కిన్ అలర్జీ వచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని జైలు అధికారులు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేశారు. బాబు ఆరోగ్యంపై ఎలాంటి భయాందోళనలు, అపోహలు అవసరంలేదని వెల్లడించారు.రాజమండ్రి పరిసరాల్లో కొన్ని రోజులుగా వాతావరణం అంతగా బాగోలేదు. పైగా 2వేల మందికి పైగా ఖైదీలు ఉన్న జైలులో ఉండటంతో చంద్రబాబు ఆరోగ్యం క్షీణించి ఉండొచ్చని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఏసీకి అలవాటు పడిన చంద్రబాబు.. జైలు వాతావరణంలో ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తోంది. 73 ఏళ్ల చంద్రబాబు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు.. ఆయనతో ములాఖత్ అయిన ప్రతిసారీ కుటుంబసభ్యులు ఆరోపించారు. అటు టీడీపీ నేతలు కూడా ఇదే అంశాన్ని లేవనెత్తుతూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు హుటాహుటిన వైద్యులు వచ్చి వైద్యపరీక్షలు నిర్వహించడంతో.. చంద్రబాబుకు ఏమైందనే ఆందోళన మొదలైంది.

# కోర్టు ఎక్కిన ఎస్ ఐ అభ్యర్ధులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు నియామకాల భర్తీ ప్రక్రియలో అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఎస్ఐ నియామక ప్రక్రియలో ఛాతీ, ఎత్తు డిజిటల్ మీటర్ ద్వారా లెక్కించడంతో అనర్హులయ్యామని పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. డిజిటల్‌గా కాకుండా మాన్యువల్‌గానే ఫిజికల్ పరీక్షలు నిర్వహించేలా పోలీసు నియామక బోర్డును ఆదేశించాలని వారు కోర్టును కోరారు. ఈ పిటిషన్లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత అక్టోబర్ 12న విచారణ జరిపారు. విచారణలో భాగంగా పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా 56 వేల మంది ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరయ్యారని.. వారిలో సరిపడా ఎత్తు లేరనే కారణంగా 5 వేల మందిని తిరస్కరించారని పిటిషనర్ల తరఫు న్యాయవాది జడ శ్రవణ్ కోర్టుకు తెలిపారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులందరూ 2019లో క్వాలిఫై అయినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో.. 2019లో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఇప్పుడెందుకు తిరస్కరణకు గురయ్యారని ధర్మాసనం ప్రశ్నించింది. 2019లో నిర్వహించిన పరీక్షల్లో ఎత్తు విషయంలో అర్హత సాధించిన పిటిషనర్లు ప్రస్తుతం డిజిటల్ మీటర్‌ను వినియోగించడంతో అనర్హులయ్యారన్నారు.ప్రతి అభ్యర్థి విషయంలో చర్యలు తీసుకున్నామని ప్రభుత్వ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. అక్టోబరు 14, 15 తేదీల్లో జరిగే మెయిన్స్‌ను తాత్కాలికంగా వాయిదా వేయాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాల వల్ల నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు. నిబంధనల మేరకే వ్యవహరించామని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వు చేశారు.

**మెయిన్ పరీక్షల షెడ్యూలు ఇలా.. :** అక్టోబరు 14న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పేపర్-1 పరీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. అక్టోబరు 15న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పేపర్-3 పరీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-4 పరీక్ష నిర్వహిస్తారు. మెయిన్

**పరీక్ష విధానం:** ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్ పరీక్ష నిర్వహిస్తారు. సివిల్ ఎస్ఐ పోస్టులకు 200 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఏపీఎస్పీ ఎస్ఐ పోస్టులకు 100 మార్కులకు రాతపరీక్ష నిర్వహిస్తారు. 100 మార్కులు ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌కు కేటాయిస్తారు. ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో ప్రశ్నపత్రం ఉంటుంది. ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు. ఎస్ఐ తుది పరీక్షలో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. ఇందులో పేపర్-1 ఇంగ్లిష్ (డిస్క్రిప్టివ్), పేపర్-2 తెలుగు/ఉర్దూ (డిస్క్రిప్టివ్), పేపర్-2 అరిథ్‌మెటిక్ ఁ రీజనింగ్/మెంటల్ ఎబిలిటీ (ఆబ్జెక్టివ్), పేపర్-4 జనరల్ స్టడీస్(ఆబ్జెక్టివ్) ఉంటాయి. వీటిలో పేపర్-1, పేపర్-2 కేవలం అర్హత పరీక్షలు మాత్రమే.ఏ కేంద్రంలో ఎంత మంది ఫిజికల్ ఈవెంట్లలో మొత్తం 31,193 మంది అభ్యర్థులు సాధించారు. వీరిలో పురుషులు-27,590 మంది, స్త్రీలు-3603 మంది పరీక్షకు హాజరుకానున్నారు. వీరికి రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. విశాఖపట్నం, ఏలూరు, గుంటూరు, కర్నూలులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. విశాఖపట్నం కేంద్రంలో మొత్తం 11,365 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో పురుషులు-9913, స్త్రీలు-1452 మంది పరీక్షలు రాయనున్నారు. ఏలూరు కేంద్రంలో మొత్తం 4162 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో పురుషులు-3649, స్త్రీలు-513 మంది పరీక్షలు రాయనున్నారు. గుంటూరు కేంద్రంలో మొత్తం 7145 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో పురుషులు-6384, స్త్రీలు-761 మంది పరీక్షలు రాయనున్నారు. కర్నూలు కేంద్రంలో మొత్తం 8521 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో పురుషులు-7644, స్త్రీలు-877 మంది పరీక్షలు రాయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 411 ఎస్సై పోస్టుల భర్తీకి గతేడాది నవంబర్‌లో పోలీసు నియామక మండలి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు మొత్తం 1,73,047 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 1,51,288 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 57,923 మంది అభ్యర్థులు ఫిజికల్ ఈవెంట్లకు అర్హత సాధించారు. వీరిలో 49,386 మంది పురుషులు, 8537 మహిళలు ఉన్నారు. ఫిజికల్ ఈవెంట్లలో అర్హత సాధించిన 31,193 మంది అభ్యర్థులకు మెయిన్ పరీక్షలు నిర్వహించనున్నారు.

# గులాబీ గూటికిపొన్నాల

**హైదరాబాద్ :** పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు జనగామ అసెంబ్లీ టికెట్ ఇవ్వకపోవడంపై తీవ్ర అసంతృప్తిగా ఉన్న ఆయన, రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంపించారు. మంత్రి కేటీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్‌లో చేరనున్నారు. పొన్నాల లక్ష్మయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖలకు మంత్రిగా పనిచేశారు. వైఎస్ కేబినెట్‌లో నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. తెలంగాణకు తొలి పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. పొన్నాల లక్ష్మయ్య వరంగల్ జిల్లాలోని జనగాం నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి దక్కకపోవడంతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పాడు. 15 ఫిబ్రవరి 1944లో వరంగల్ జిల్లాలో జన్మించిన పొన్నాల 1980 నుంచి కాంగ్రెస్‌లో పని చేస్తున్నారు. జనగామ అభ్యర్థిగా పొన్నాల లక్ష్మయ్యను కేసీఆర్ ప్రకటిస్తారన్న ప్రచారం జరుగుతోంది. పల్లా రాజేశ్వర్ రెడ్డిని అభ్యర్థి అని చెప్పినా అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఆర్టీసీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్థానంలో పొన్నాలను బరిలోకి దించుతారన్న ప్రచారం జరుగుతోంది. బీసీ కార్డును ప్రయోగిస్తే లాభం చేకూరుతుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోందిఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు రాసిన లేఖలో పొన్నాల లక్ష్మయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోందని లేఖలో ప్రస్తావించారు పొన్నాల. పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయన్న ఆయన, తన లాంటి సీనియర్ నాయకుడు పార్టీ అంశాలు చర్చించాలంటే నెలల తరబడి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూడడం దురదృష్టకర పరిణామమని వెల్లడించారు.ఢిల్లీకి వచ్చిన 10 రోజులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలుద్దామని ప్రయత్నిస్తే, ఒక్క నిమిషం కూడా సమయం ఇవ్వలేదని ఆరోపించారు. ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే కనీసం ఒక్కసారి కూడా బదులు ఇచ్చిన సందర్భం లేదన్నారు. అమెరికాలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలో కీలకమైన ఇంజనీర్‌గా పనిచేస్తున్న సమయంలో, అప్పటి జాతీయ నాయకులు పీవీ నరసింహారావు పిలుపుతో కాంగ్రెస్‌లో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా చేరానని, నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల కార్యకర్త నుంచి తెలంగాణ రాష్ట్ర తొలి పిసిసి అధ్యక్షుడి వరకు కీలక పదవులను చేపట్టినట్లు చెప్పారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, సుమారు 12 సంవత్సరాల పాటు మంత్రిగా తెలంగాణ తొలి పీసీసీ అధ్యక్షుడిగా పని చేసినట్లు లేఖలో ప్రస్తావించారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తీవ్రంగా కలిసివేశాయని, 2015లో పిసిసి అధ్యక్ష పదవి నుంచి అకారణంగా తొలగించినా, దాదాపు 9 ఏళ్లు ఏలాంటి పదవి ఇవ్వకపోయినా పార్టీ కోసం పని చేశానన్నారు. 2014లో దేశవ్యాప్తంగా పార్టీ ఓటమిపాలయితే, తెలంగాణ ఓటమికి తనను బలి చేశారన్న పొన్నాల, అదే 2018 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడకపోయినా ఆనాటి నాయకత్వంపై చర్యలు తీసుకోలేదని, పైగా పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. తాను పార్టీ సిద్ధాంతాల ప్రకారం బడుగు బలహీన వర్గాలు అంశాలను ఎత్తిచూపడం, పార్టీ బలోపేతానికి తన వంతుగా అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నానని చెప్పారు. ఎంత మంది ఎన్ని రకాలుగా తనపై మాట్లాడిన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని స్పష్టం చేశారు

# 'పవర్' ఫుల్ తెలంగాణ

### మూడేళ్లలో అదనంగా 12,677 మెగావాట్లు

తెలంగాణలో పెరిగే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని 28 వేల మెగావాట్లకు తీసుకుపోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. విభజన చట్టంలోని ఇచ్చిన హామీ మేరకు రామగుండంలోని ఎన్టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్లకు కేంద్రం నుంచి ఆమోదం తీసుకున్నది. ఇప్పటికే మొదటి దశలలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల నిర్మాణాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. 4వేల మెగావాట్ల యాదాద్రి ప్లాంటు నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయి. ఛత్తీష్‌గఢ్ నుంచి రెండో దశలో మరో 1000 మెగావాట్లు, సింగరేణి నుంచి మరో 800 మెగావాట్లు, సీఎన్ జీ ద్వారా 90 మెగావాట్లు, సోలార్ ద్వారా 1,584 మెగావాట్లు, హైడెల్ ద్వారా 90 మెగావాట్లు అందుబాటులోకి వస్తుంది. వీటన్నింటి ద్వారా వచ్చే మూడేళ్లలో 12,677 మెగావాట్లు అదనంగా వచ్చి చేరుతుంది. ఇప్పుడున్న కరెంట్‌ను కలుపుకొంటే మూడేళ్ల తర్వాత తెలంగాణలో 28వేల మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యానికి చేరుకుంటుంది. దీంతో తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారుతుంది.

### తలసరి విద్యుత్ వినియోగం 2,126 యూనిట్లు

తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. 2014లో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 1,356 యూనిట్లు మాత్రమే ఉండేది. అది 2021-22 నాటికి 2,126 యూనిట్లకు పెరిగింది. ఈ ఏడాది మరిన్ని యూనిట్ల వరకు తలసరి వినియోగం పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో జాతీయ సగటున పరిశీలిస్తే 1,255 యూనిట్లుగా నమోదైంది. తెలంగాణ తలసరి వినియోగం, జాతీయ తలసరి వినియోగం కన్నా 69శాతం ఎక్కువగా నమోదైంది. విద్యుత్ సరఫరాలో నష్టాలను కూడా అధిగమించింది. 2014లో 16.06 శాతం నుంచి 11.01 శాతం వరకు తగ్గింది.

### యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణం

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కోతల నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండు పవర్ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. భద్రాద్రిలో 1,080 మెగావాట్ల సామర్థ్యంతో 4 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైంది. 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కొత్తగూడెం ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ప్రారంభమైంది. మంచిర్యాల జిల్లా జైపూర్‌లో 1,200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి నిర్మించిన ప్లాంటు కూడా ప్రారంభమైంది.దీనికి అదనంగా 8,085 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. నల్లగొండ జిల్లా దామరచర్లలో టీఎస్ జెన్‌కో నిర్మిస్తున్న 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

### 5,741 మెగావాట్ల సోలార్ విద్యుత్

ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రం ఏర్పడే నాటికి సోలార్ పవర్ కేవలం 74 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే ఉండేది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల ఇప్పుడు రాష్ట్రంలో 5,741 మెవాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో విద్యుత్ సరఫరాలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని ప్రభుత్వం చెబుతోంది.

### విద్యుత్ శాఖకు "అప్పుల" షాక్

రాష్ట్రంలోని డిస్కంలు ఏయేటికాఏడు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాయి. ఆదాయం సంగతి దేవుడెరుగు రోజురోజుకూ అప్పులు పెరిగిపోతుండటంతో సంస్థ గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నది. రాష్ట్రంలో ఏదైనా శాఖలో ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందుతున్నాయంటే అది కేవలం విద్యుత్ శాఖలోనే. అలాంటి శాఖ సైతం నష్టాల్లో ఉండటం ఆందోళనను కలిగిస్తున్నది.

### రూ.45 వేల కోట్ల నష్టాలు

ఇదిలాఉండగా వినియోగదారులకు 24 గంటలు కరెంట్‌తో పాటు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం తీరు కారణంగానే సంస్థ నష్టాల ఊబిలో చిక్కుకుంది. తెలంగాణ ఆవిర్భావం అనంతరం 2015 నాటికి నష్టాలు రూ.2,974 కోట్లు ఉంటే తొమ్మిదేండ్లలో రూ.45 వేల కోట్లకు చేరుకోవడం దీనికి నిదర్శనం.

### వినియోగదారులపై భారం

నష్టాల నుంచి గట్టెక్కేందుకు విద్యుత్ సంస్థలు వినియోగదారులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా భారాన్ని మోపుతున్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను గృహ విని యోగదారులపై ఒక్కో యూనిట్‌కు రూ.50 పైసల భారం మోపారు. ఎల్‌టీ గృహేతర, హెచ్‌టీ వినియోగదారులపై ఒక్కో యూనిట్‌కు రూపాయి పెంచారు. ఈ చార్జీల పెంపుతో ప్రజలపై ఏటా రూ.5,596 కోట్ల భారం పడుతోంది. కరెంటు చార్జీలు పెంచినా లోటు తగ్గకపోవడంతో డెవలప్ మెంట్ చార్జీలతోపాటు అడిషనల్ కంజప్షన్ డిపాజిట్(ఏసీడీ) చార్జీల పేరిట డిస్కంలు వినియోగదారులపై ఎడాపెడా భారం మోపాయి.

### డిస్కంల నష్టాలు (రూ.కోట్లలో)

2018-19 4339.89, 2019-20 6056.54, 2020-21 6686.31, 2021-22 5812, మొత్తం 22897.14.

# తెలంగాణకు కొత్త ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కొత్తగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను ఎంపిక చేసింది. తెలంగాణ సర్కార్ పంపించిన జాబితా నుంచి ఒక్కో పోస్టుకు ఒకరిని ఎంపిక చేసి ఆ వివరాలను రాష్ట్రానికి పంపించింది. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం పంపించిన జాబితాలోని ఐపీఎస్, ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కొత్తగా జీవో విడుదల చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ పోలీసు బాస్‌గా సందీప్ శాండిల్యను నియమించారు.

ప్రస్తుతం పోలీసు అకాడమీ డైరెక్టర్‌గా ఉన్న సందీప్ శాండిల్య, కొత్తగా నియమితులైన అధికారులు శుక్రవారం సాయంత్రంలోగా బాధ్యతలు చేపట్టాలని సీఎస్ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితాలోని ఐఏఎస్‌లు, వారి స్థానాలను తాజాగా ప్రకటించారు. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీ ప్రసాద్ ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శిగా సునీల్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధప్రకాశ్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా క్రిస్టినా నియామకం అయ్యారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా భారతీ హొలీకేరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్‌గా గౌతం, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంత్, నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా ఆశీష్ సంగ్వాన్‌ను నియమించారు. ఇక కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఐపీఎస్‌ల జాబితాలో కింది వారు ఉన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీగా సంప్రీత్ సింగ్, నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా కల్మేశ్వర్, సంగారెడ్డి జిల్లా ఎస్పీగా చెన్నూరి రూపేష్, కామారెడ్డి జిల్లా ఎస్పీగా సింధూ శర్మ, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీగా వైభవ్ రఘునాథ్, జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీగా రితిరాజ్, మహబూబాబాద్ జిల్లా ఎస్పీగా పాటిల్ పంగ్రామ్‌సింగ్ గణపతిరావ్, నారాయణపేట్ జిల్లా ఎస్పీగా యోగేష్ గౌతమ్, భూపాలపల్లి జిల్లా ఎస్పీగా కిరణ్ ప్రభాకర్, సూర్యాపేట జిల్లా ఎస్పీగా రాహుల్ హెగ్డే నియామకం అయ్యారు.

# హైదరాబాద్ సీపీగా సందీప్ శాండిల్య

కంట్రోల్ సెంటర్‌లో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సందీప్ శాండిల్య విధులు చేపట్టారు. తెలంగాణలో మరికొన్ని రోజుల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న వేళ రాష్ట్రంలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ ఆ స్థానాల్లో కొత్త వారిని నియమించాలని కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది.

ఈ మేరకు ఫైనల్ చేసిన లిస్ట్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదల చేశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా సందీప్ శాండిల్య నియమితులయ్యారు.

బాధ్యతలు చేపట్టిన తర్వాత సీపీ సందీప్ శాండిల్య మాట్లాడారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో హైదరాబాద్ కొత్త సీపీగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది, అధికారులతో తాజా పరిస్థితులపై సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# ఆపరేషన్ అజయ్

భారతీయులు సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధాన్ని కళ్లారా చూసి ప్రాణ భయంతో వణికిపోతున్న తమను భారత అధికారులు స్వదేశానికి తీసుకురావడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్‌లో చిక్కుకుపోయి సురక్షితంగా భారత్‌కు చేరుకున్న వారికి కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఢిల్లీ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంతో అక్కడ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నుంచి తమను స్వదేశానికి తీసుకురావడం పట్ల వారు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధం నేపథ్యంలో అక్టోబర్ 7వ తేదీనే ఎయిర్ ఇండియా తమ విమాన రాకపోకలను రద్దు చేసింది. ఈ నేపథ్యంలోనే భారతీయులు ఇజ్రాయెల్‌లోనే చిక్కుకుపోయారు. ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ప్రస్తుతం కేంద్రం సొంత ఖర్చులతో ప్రత్యేక విమానాలలో భారతీయులను స్వదేశానికి తీసుకువస్తోంది. ఇజ్రాయెల్‌లో దాదాపు 18 వేల మంది భారతీయులు నివసిస్తున్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో చిక్కుకుపోయిన భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ అజయ్'పేరుతో ఇజ్రాయెల్‌లోని భారతీయుల తరలింపు ప్రక్రియను గురువారం భారత్ ప్రారంభించింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభిస్తున్నట్లు బుధవారం ట్వీట్ చేశారు. భారతీయులు సురక్షితంగా దేశానికి తిరిగి రావడానికి ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాల్లోని తమ పౌరుల భద్రతకు భారత్ పూర్తిగా కట్టుబడి ఉందని జై శంకర్ వెల్లడించారు. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధంతో పశ్చిమాసియాలో రోజురోజుకూ ఉద్రిక్తత తీవ్రమవుతోంది. ఇప్పటికే గాజా స్ట్రిప్‌ను అష్ట దిగ్బంధం చేసిన ఇజ్రాయెల్ హమాస్ ఉగ్రవాదులకు చుక్కలు చూపిస్తోంది. హమాస్ ఉగ్రవాదులు కూడా ఇజ్రాయెల్ సైన్యంపై రాకెట్లతో ఎదురుదాడికి దిగుతున్నారు. ఈ దాడిలో ఇరువైపులా 2800 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్‌లో 13 వందల మంది, గాజాలో 1355 మందికిపైగా బలయ్యారు. దీంతో ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న ప్రజలను తరలించేందుకు అన్ని దేశాలు ప్రత్యేక ఆపరేషన్లను ప్రారంభించాయి.

# కొండగట్టు నుంచి కాంగ్రెస్ బస్సు యాత్ర

ఈ క్రమంలోనే అభ్యర్థుల లిస్ట్ ఫైనల్ చేసే పనిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వాన్ని కూడా ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్, నోటిఫికేషన్ తేదీలు ఖరారు కావడంతో ప్రచారానికి కూడా సిద్ధం అవుతోంది. దీంతో పార్టీ జాతీయ నేతలు తెలంగాణలో పర్యటించనున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తెలంగాణకు రానున్నారు. ఈ నెల 18 వ తేదీన రాహుల్, ప్రియాంకలు జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆంజనేయ స్వామిని ఈనెల 18 వ తేదీన మధ్యాహ్నం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలు ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఆ ప్రత్యేక పూజల తర్వాత తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను ప్రారంభించనున్నారు. కొండగట్టు నుంచి బస్సు ద్వారా మల్యాల మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నారు. ఇక జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సాయంత్రం రాహుల్ గాంధీ రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సహా సీనియర్ నేతలంతా హాజరు కానున్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల పేరుతో ఎన్నికల మేనిఫేస్టో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్లాలని యోచిస్తోంది. ఇక వచ్చే వారం కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల తొలి జాబితా బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే కాంగ్రెస్ పార్టీకి వలసల బెడద పట్టుకుంది. పార్టీ తరఫున టికెట్ రాదని నిర్ధారించుకున్న పలువురు నేతలు హస్తం పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య రాజీనామా చేశారు. జనగామ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్య ఆ టికెట్ తనకు కేటాయించరని భావించిన పొన్నాల పార్టీలో ఉండటం అనవసరమని భావించి రాజీనామా చేశారు. ఆయన త్వరలోనే బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం.

# బూతులు మాట్లాడుతున్న నేతలకు పోలింగ్ బూతులో సమాధానం చెప్పండి

అనంతరం వెంకయ్య మాట్లాడుతూ.. మనం ఏం చేయలేం అనుకోవద్దని, అందరూ కలిసి చెడును కడిగేయాలని పిలుపునిచ్చారు. గొప్పవారిని చట్టసభలకు ఎన్నుకోవాలని సూచించారు. విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలని మాజీ రాష్ట్రపతి చెప్పారు. సదాశివరావు లాంటి వైద్యులు ప్రజాసేవ కోసమే వైద్య వృత్తిలో కొనసాగారని, రాజకీయాల్లోనూ ఆయన తనదైన ముద్రవేశారన్నారు. రాజకీయ నేతగా సదా శివరావు తనదైన శైలిలో సామాన్యులకు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. వైద్య, కళా, రాజకీయ రంగాలకు కాసరనేని చేసిన సేవల్ని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగిన కాసరనేని జీవితం అందరికీ స్ఫూర్తి అన్నారు. ఇప్పుడు హాస్పిటల్లో ఫీజులు మాత్రమే పరమావధిగా వైద్యం చేస్తున్నారని అన్న అపవాదు ఉందని, దాని నుంచి వైద్య రంగం బయట పడాలని సూచించారు. కులం, డబ్బు అండతో క్రిమినల్స్ రాజకీయాల్లో ఉన్నారని మండిపడ్డారు. కులం, మతం, నేర మనస్తత్వం, డబ్బు ఎక్కువ కావడ వల్లే ఈ పరిస్థితి వచ్చిందని, చట్టసభల్లో వ్యక్తిగత దూషణలకు అవకాశం ఉండరాదని స్పష్టం చేశారు. బూతులు మాట్లాడుతున్న రాజకీయ నాయకులకు పోలింగ్ బూతులో సమాధానం చెప్పాలని ఉద్ఘాటించారు. చట్ట సభలు ప్రజలకు మేలు చేసే దేవాలయాలు వాటిని ప్రతీకారం తీర్చుకోవడం కోసం వాడుకోరాదని హితవు పలికారు. కులం చూసి కాదు గుణం చూసి ఓటు వేయాలని వెంకయ్య అన్నారు. అనంతరం వైద్య, విద్యా, రాజకీయ రంగాలలో విశేష ప్రతిభ కలిగిన పలువురికి సేవ పురస్కారాలను వెంకయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు పొన్నాల లక్ష్మయ్య గుడ్ బై

మంత్రి కేటీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్‌లో చేరనున్నారు. పొన్నాల లక్ష్మయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖలకు మంత్రిగా పనిచేశారు. వైఎస్ కేబినెట్‌లో నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. తెలంగాణకు తొలి పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. పొన్నాల లక్ష్మయ్య వరంగల్ జిల్లాలోని జనగాం నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి దక్కకపోవడంతో ఆ పార్టీకి గుడ్ బై చెప్పాడు. 15 ఫిబ్రవరి 1944లో వరంగల్ జిల్లాలో జన్మించిన పొన్నాల 1980 నుంచి కాంగ్రెస్‌లో పని చేస్తున్నారు.

### జనగామ టికెట్ ఇస్తారా.?

జనగామ అభ్యర్థిగా పొన్నాల లక్ష్మయ్యను కేసీఆర్ ప్రకటిస్తారన్న ప్రచారం జరుగుతోంది. పల్లా రాజేశ్వర్ రెడ్డిని అభ్యర్థి అని చెప్పినా అధికారికంగా బీఆర్ఎస్ ప్రకటించలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఆర్టీసీ ఛైర్మన్ పదవి కట్టబెట్టింది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్థానంలో పొన్నాలను బరిలోకి దించుతారన్న ప్రచారం జరుగుతోంది. బీసీ కార్డును ప్రయోగిస్తే లాభం చేకూరుతుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

### లేఖలో ఘాటు కామెంట్స్

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు రాసిన లేఖలో పొన్నాల లక్ష్మయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోందని లేఖలో ప్రస్తావించారు పొన్నాల. పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయన్న ఆయన, తన లాంటి సీనియర్ నాయకుడు పార్టీ అంశాలు చర్చించాలంటే నెలల తరబడి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూడడం దురదృష్టకర పరిణామమని వెల్లడించారు. ఢిల్లీకి వచ్చిన 10 రోజులు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలుద్దామని ప్రయత్నిస్తే, ఒక్క నిమిషం కూడా సమయం ఇవ్వలేదని ఆరోపించారు. ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే కనీసం ఒక్కసారి కూడా బదులు ఇచ్చిన సందర్భం లేదన్నారు.

### పీవీ నరసింహారావు పిలుపుతో

అమెరికాలో అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలో కీలకమైన ఇంజనీర్‌గా పనిచేస్తున్న సమయంలో, అప్పటి జాతీయ నాయకులు పీవీ నరసింహారావు పిలుపుతో కాంగ్రెస్‌లో చేరానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా చేరానని, నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల కార్యకర్త నుంచి తెలంగాణ రాష్ట్ర తొలి పిసిసి అధ్యక్షుడి వరకు కీలక పదవులను చేపట్టినట్లు చెప్పారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, సుమారు 12 సంవత్సరాల పాటు మంత్రిగా తెలంగాణ తొలి పీసీసీ అధ్యక్షుడిగా పని చేసినట్లు లేఖలో ప్రస్తావించారు. ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు తీవ్రంగా కలిసివేశాయని, 2015లో పిసిసి అధ్యక్ష పదవి నుంచి అకారణంగా తొలగించినా, దాదాపు 9 ఏళ్లు ఏలాంటి పదవి ఇవ్వకపోయినా పార్టీ కోసం పని చేశానన్నారు.

### బలి పశువును చేశారు

2014లో దేశవ్యాప్తంగా పార్టీ ఓటమిపాలయితే, తెలంగాణ ఓటమికి తనను బలి చేశారన్న పొన్నాల, అదే 2018 లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపడకపోయినా ఆనాటి నాయకత్వంపై చర్యలు తీసుకోలేదని, పైగా పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. తాను పార్టీ సిద్ధాంతాల ప్రకారం బడుగు బలహీన వర్గాలు అంశాలను ఎత్తిచూపడం, పార్టీ బలోపేతానికి తన వంతుగా అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నానని చెప్పారు. ఎంత మంది ఎన్ని రకాలుగా తనపై మాట్లాడిన పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని స్పష్టం చేశారు

# సుప్రీంలో తాత్కాలిక ఊరట

సోమవారం కోర్టు సమయం పూర్తయ్యే వరకూ విచారణ జరిగింది. మంగళవారం ఉదయమే విచారణ ప్రారంభమైన వెంటనే.. హరీష్ సాల్వేను ఎంత సేపు వాదనలు వినిపిస్తారని ధర్మాసనం అడిగింది. గంటసేపు అని చెప్పారు. ఆ మేరకు వాదనలు వినిపించారు. రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్ సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. "రఫేల్ కేసు ఆరోపణలు 2016కు సంబంధించినవి. 2019లో యశ్వంత్ సిన్హా పిటిషన్లపై తీర్పులు వచ్చాయి. చట్ట సవరణకు ముందున్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకునే 2019లో కేసు కొట్టేశారు. అన్నిరకాల విధుల్లోని ప్రభుత్వ అధికారులకు సెక్షన్ 17ఎతో రక్షణ లభించింది"అని వాదించారు. వివిధ హైకోర్టుల్లో వచ్చిన తీర్పులను ఉదహరించిన సాల్వే.. స్కిల్ కేసులో చంద్రబాబుపై నమోదైన ఎఫ్ఐఆర్ చట్టబద్ధం కాదన్నారు. దాన్నే సవాల్ చేస్తున్నామని . అన్నీ కలిపేసి ఒక ఎఫ్ఐఆర్‌ను రూపొందించారు. అందులో ఎక్కడా చంద్రబాబు పేరు లేదన్నారు.

### ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ వాదనలు

2018కి ముందు విచారణ కొంతవరకు జరిగి నిలిచిపోయిందని అంతమాత్రాన విచారణ జరగనట్లు కాదని సీఐడీ తరఫున ముకుల్ రోహత్గీ వాదించారు. హైకోర్టులో విచారణ ముగిశాక పత్రాలు ఇచ్చామన్న దానిని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. 2018 చట్టసవరణ తర్వాత చంద్రబాబును ఎఫ్ఐఆర్‌లో చేర్చినప్పటికీ దీన్ని రాజకీయ ప్రతీకార చర్యగా చూడకూడదని వాదించారు. ఆయనపై తగినన్ని ఆధారాలు దొరికిన తర్వాత 2021లో కేసు నమోదు చేశారని కేసులో చంద్రబాబును ఎప్పుడు చేర్చినప్పటికీ విచారణ కొనసాగుతున్నట్లుగానే పరిగణించాలని వాదించారు. నేరం ఎప్పుడు జరిగిందో.. అప్పటి చట్టం ప్రకారమే విచారణ జరపాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పరిణామ క్రమంలో చట్టంలో వచ్చిన మార్పులను పాత నేరాలకు వర్తింపజేయకూడదన్నారు. చట్టసవరణలతో ఎలాంటి పరిణామాలు వచ్చాయన్నది కాదు ఎప్పటి నేరానికి అప్పటి చట్టమే వర్తించాలన్నారు.

### ప్రభుత్వం తరపు లాయర్‌కు ధర్మాసనం పలు ప్రశ్నలు

ప్రభుత్వం తరపు లాయర్ ముకుల్ రోహత్గీకి పలు సందేహాలను వ్యక్తం చేసింది. 17ఏ నేరానికి వర్తిస్తుందా ? నిందితులకు వర్తిస్తుందా? అని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు. 2018లో విచారణ ప్రారంభించినప్పుడు ఏమి కనిపెట్టారు? అని ప్రశించారు. 'అవినీతికి సంబంధించిన సెక్షన్ అమలు కాకపోతే మిగతా సెక్షన్స్ కింద ప్రత్యేక కోర్టు విచారించవచ్చా?... మిగతా సెక్షన్‌ల కింద పెట్టిన కేసులు చెల్లుతాయా ? లేదా ?' అని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.

### చంద్రబాబు లాయర్లకు ప్రశ్నలు

వాదన ప్రారంభమైన తర్వాత కూడా సుప్రీం కోర్టు చంద్రబాబు లాయర్లను పలు ప్రశ్నలు సంధించింది. ఈ కేసులో బెయిల్ ప్రయత్నాలు జరుగుతున్నాయా లేదా అని క్వశ్చన్ చేసింది.

# సందడిలో సడేమియా

పార్టీ అభ్యర్థులు ఇప్పటికే ఒక రౌండ్ ప్రచారం ముగించేశారు. కాంగ్రెస్, బీజేపీలు ఇంకా అభ్యర్థులను ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యాయి. కొందరు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఓ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, ఇతర పార్టీలపై వేధిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు సమీపిస్తున్న ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులపై పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నాయి.

### ఈసీకి ఫిర్యాదుల వెల్లువ

జనగామ కలెక్టర్ శివలింగయ్యపై ప్రతిపక్ష నేతలు సీఈఓకు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి సానుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కాంగ్రెస్, సీపీఎం, వైఎస్సార్టీపీతో పాటు ఇతర నాయకులు ఫిర్యాదుచేశారు. మరో ఇద్దరు కలెక్టర్లపైనా ఆన్లైన్లో కంప్లైంట్స్ అందాయి. అధికార బీఆర్ఎస్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే.సురేష్ కుమార్‌ను బదిలీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈసీకి ఫిర్యాదు చేశారు. సురేష్ కుమార్ నిబంధనలు ఉల్లంఘించి ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సన్మానించి ఫొటోలు దిగిన తీరును ఫిర్యాదుకు జత చేశారు. జిల్లాలో రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

### డీజీపీ అంజనీకుమార్ పై ఫిర్యాదు?

డీజీపీ అంజనీ కుమార్పై కూడా నేరుగా ఈసీకి ఫిర్యాదులు వెళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణలోని రాజకీయ పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి ఉన్నతాధికారులపై ఊహించని స్థాయిలో ఫిర్యాదులు చేస్తున్నాయి. ఇప్పటికే ఎన్నికల సంఘం 20 మంది అధికారులపై వేటు వేసింది. మిగిలిన జిల్లాలు, నియోజకవర్గాల నుంచి ఆ అధికారి మాకొద్దంటూ ఫిర్యాదులు చేస్తున్నారు. విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని.. ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని లేఖలు ఇస్తున్నారు. సీఈఓను కలిసి ఫిర్యాదు చేయడమే కాకుండా ఈసీకి కూడా డైరెక్ట్ మెయిల్స్ పంపుతున్నారు. ఇప్పటి వరకు కలెక్టర్లు, ఎస్పీలు, కిందిస్థాయి ఆఫీసర్లపై భారీగా ఫిర్యాదులు చేశారు. ఈసీ సడెన్గా ఇరవై మంది అధికారులను బదిలీ చేయడంతో రాష్ట్ర అధికార యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్తో కూడిన కేంద్ర ఎన్నికల సంఘం టీమ్ రాష్ట్రంలో పర్యటించింది. అన్ని రాజకీయ పార్టీలతో ప్రత్యేకంగా సమావేశమైంది. బీఆర్ఎస్ పార్టీ మినహా కాంగ్రెస్, బీజేపీ మిగతా అన్ని పొలిటికల్ పార్టీలు రాష్ట్ర అధికార యంత్రాంగంపై ఫిర్యాదులు చేశాయి. గులాబీ పార్టీకి అనుకూలంగా కొందరు అధికారులు పనిచేస్తున్నారని, డబ్బు, మద్యం పంపిణీని గత ఉప ఎన్నికల్లో నివారించలేకపోయారని ఫిర్యా దు చేశాయి. పార్టీల నేతలు, ఇతరులు ఈ%--%మెయిల్స్ ద్వారా అధికారులపై ఈసీకి ఫిర్యాదులు పంపారు.

### అధికారులు బెదిరిస్తున్నారు

తెలంగాణలో కొందరు అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను వేధిస్తున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తెలిపారు. కొందరు అధికారులు కాంగ్రెస్ అభిమానులను, కార్యకర్తలను వేధిస్తున్నారని అటువంటి వారికి మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. పలువురు అధికారులు కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ డీజీపీని తొలగించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర కాంగ్రెస్ పార్టీ అభిమానులను బెదిరిస్తున్నారని , నిఘా పెడుతున్నారని ఆరోపించారు. అరవింద్ కుమార్, జయేష్ రంజన్ లాంటి అధికారులు వ్యాపారులను బీఆర్ఎస్ కు చందాలు ఇమ్మంటూ బెదిరిస్తున్నారని అన్నారు.

# తెలంగాణలో హ్యాట్రిక్ మాదే

ఇక కాంగ్రెస్ పార్టీ గురించి స్పందించిన కేటీఆర్ తెలంగాణలో 40 చోట్ల కూడా అభ్యర్థులే లేని హస్తం పార్టీ 70 చోట్ల గెలుస్తామని ఎలా చెబుతోందని ప్రశ్నించారు. ఇక డబ్బులు ఇచ్చిన వారికే కాంగ్రెస్ పార్టీలో టికెట్లు దక్కుతాయని ఆరోపించారు. కూకట్‌పల్లి సీటు కోసం రూ.15 కోట్లు అడిగినట్లు స్వయంగా ఓ కాంగ్రెస్ నేతనే చెప్పారని అన్నారు. తాను గతంలో చెప్పిన విధంగానే కర్ణాటకలో అక్రమ డబ్బు జమ అవుతోందని ఆరోపించారు. ఇప్పటికే కర్ణాటక నుంచి రూ.8 కోట్లు కొడంగల్‌కు చేరినట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు. తాము ప్రతీకార రాజకీయాలు చేయడం లేదన్న కేటీఆర్ రేవంత్‌రెడ్డి అక్రమాలపై ఐటీ, ఈడీ ఎందుకు సోదాలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, పెన్షనర్లకు శుభవార్త వినిపించనున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.గతంలో 2004, 2009 లలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆరోపించారు.

గతంలో లాగే బీఆర్ఎస్‌కు 88 సీట్లు రావచ్చని అంచనా వేశారు. హుజూరాబాద్‌లో కూడా ఈసారి విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ 50 చోట్ల పోటీ చేసినా వైఎస్ షర్మిల 119 సీట్లలో పోటీ చేసినా అభ్యంతరం లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. త్వరలో వివిధ పార్టీల నుంచి చాలా మంది బీఆర్ఎస్లో చేరుతారని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత గాంధీ భవన్‌లో నేతలు తన్నుకుంటారని ఎద్దేవా చేశారు. హస్తం పార్టీలో ముఖ్యమంత్రి పదవికి ఇద్దరి మధ్య అంగీకారం కుదిరినట్టు సమాచారం ఉందని కేటీఆర్ వివరించారు.రాహుల్ గాంధీ లీడర్ కాదని రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్‌లో చేరతానంటే రేపే వెళ్లి ఆహ్వానిస్తానని చెప్పారు. కేంద్రమంత్రి అమిత్ షా చెప్పే అబద్ధాలకు హద్దు లేదని విమర్శించారు. బీజేపీని వారి అధిష్ఠానమే సీరియస్‌గా తీసుకోవడం లేదని అన్నారు. 110 స్థానాల్లో బీజేపీ డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కమలం పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎస్‌కు దోస్తీ ఉంటే తాము నరేంద్ర మోదీని ఎందుకు తిడతామని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై ఆయన కుమారుడు లోకేశ్ చేసిన ట్వీట్‌పైనా కేటీఆర్ స్పందించారు. ఈ వార్త తనకు బాధ కలిగించిందని కేటీఆర్ తెలిపారు. కుమారుడిగా తండ్రి ఆరోగ్యంపై ఆందోళన ఎలా ఉంటుందో తనకు తెలుసని అన్నారు. కేసీఆర్ నిరాహార దీక్ష సమయంలో కూడా తనకు తీవ్ర ఆందోళన కలిగిందని గుర్తు చేశారు. హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉండాలనే ఇక్కడ ఆందోళనలు వద్దంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.



# సినిమాల కోసం కష్టపడి పని చేస్తేనే సంతృప్తి

తాజాగా జరిగిన ఓ పుస్కకావిష్కరణలో మెగాస్టార్ చిరంజీవి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాల కోసం కష్టపడి పని చేస్తేనే సంతృప్తిగా ఉంటుందని అన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన హీరోయిజం, ఎలివేషన గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. "ఒక్కోసారి నాకు అనిపిస్తూ ఉంటుంది. ఇంత సాధించినా ఇంకా ఇంత కష్టపడటం అవసరమా? ఇంకా ఎన్ని రోజులు ఇలా కష్టపడి డ్యాన్సలు ఫైట్‌లు చేయాలని అనుకుంటూ ఉంటాను. నడుచుకుంటూ వెళ్లి, రీరికార్డింగ్‌తో హీరోయిజాన్ని లేపే రోజులివి. హాయిగా సెట్‌కు వెళ్లి మేకప్ వేసుకుని, నటించి.. వాళ్లు ఇచ్చిన డబ్బులు జేబులో పెట్టుకుని వచ్చే?స్త బాగుంటుంది. కానీ, అలాంటి పరిస్థితి మనది కాదు. మనం ఆడాలి, నిజంగానే ఫైట్లు చేయాలి. ఒళ్లు హూనం చేసుకోవాలి. అలా చేయకపోతే దర్శక–నిర్మాతలకు, సినిమా చూ?స ప్రేక్షకు?కు తృప్తి ఉండదు. ఫైనల్‌గా నాకూ తృప్తి ఉండదు. అందుకే నిరంతరం కష్టపడాలి అంటాను" అని చిరంజీవి అన్నారు. అయితే దీనిని కొందరు పాజిటివ్‌గా తీసుకుంటే మరికొందరు నెగటివ్ వేలో తీసుకున్నారు. రీరికార్డింగ్‌తో హీరోయిజం ఎలివేట్ అవుతుందా? దాంతోనే సినిమాలు ఆడుతున్నాయా? అని కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి చేతిలో రెండు చిత్రాలున్నాయి. 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో మెగా157 చేస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. నవంబర్‌లో సెట్స్ మీదకెళ్లే అవకాశం ఉంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ ?? సోషియో ఫాంటసీ కథాంశంతో ఈ చిత్రం రాబోతోంది. త్వరలోనే అందరినీ సినిమాటిక్ అడ్వెంచర్‌లోకి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. ఈ చిత్రంలో కథానాయికగా అనుష్క పేరు పరిశీలనతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం తర్వాత చిరు తనయ సుష్మిత నిర్మాణంలో గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్'పై ఓ సినిమా ప్లాన చేస్తున్నారు. ఈ చిత్రానికి కల్యాణ్‌కృష్ణ దర్శకత్వం వహిస్తాడని సమాచారం.

## స్నేహం కోసం నయనతార '9 స్కిన్' నుంచి సమంతకు గిఫ్టుగా కాస్మోటిక్స్



దక్షిణాదిన లేడీ సూపర్‌స్టార్‌గా గుర్తింపు పొందారు నయనతార. గ్లామర్ పాత్రలతోపాటు కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు పెద్ద పీట వేస్తూ కెరీర్‌లో దూసుకెళ్తుంది. అంతే కాదు నిర్మాణరంగంలోనూ దిగింది. తాజాగా నయన తన భర్త విఘ్నేష్ శివన్ తో కలిసి '9 స్కిన్' అనే బ్యూటి కేర్ బిజినెస్ ప్రారంభించింది. ఈ సంస్థ నుంచి వచ్చే ఉత్పత్తులను స్వయంగా ఆమె ఉపయోగించి అంతా ఓకే అనుకున్నాకే మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఈ కాస్మోటిక్స్ ఇండియాతోపాటు మలేషియా మరియు సింగపూర్‌లలో కూడా మార్కెట్ చేస్తున్నారు. కొత్త కంపెనీ కావడం, పైగా సొంతది కావడంతో నయన బాగానే ప్రమోట్ చేస్తోంది. ఇందులో భాగంగానే తన స్నేహితురాలు సమంతకు నయనతార '9 స్కిన్' నుంచి కాస్మోటిక్స్ గిఫ్టుగా పంపి ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా తెలియజేసింది సమంత. 'స్కిన్ 9' ఉత్పత్తులు అద్భుతంగా ఉన్నాయి. వీటిని వాడేందుకు చాలా ఉత్సాహంగా ఉంది. థ్యాంక్యూ నయనతార. '9 స్కిన్'కి ఆల్ ది వెరీ బెస్ట్' అని సమంత తన ఇనస్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఇటీవల నయన జవాన్ చిత్రంతో అలరించారు. తాజాగా గాడ్ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. సమంత తను అంగీకరించిన చిత్రాలు పూర్తి చేసిన ప్రస్తుతం రిలాక్స్ అవుతున్నారు. ఆమె నటించిన సటాడెల్ విడుదలకు సిద్ధమవుతోంది.

# నేను అడల్ట్ సినిమాలే చేస్తా



ఏక్త కపూర్ ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు. బాలీవుడ్ నిర్మాతల్లో బోల్డ్ బ్యూటీ అనొచ్చు. బాలాజీ టెలీఫిల్మ్స్ సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, క్రియేటివ్ హెడ్‌గా సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతున్నారు. దీనికి కో కంపెనీగా బాలాజీ మోషన్ పిక్చర్స్, ఆల్ట్ బాలాజీ సంస్థలను నెలకొల్పి, సినిమా, టీవీ, డిజిటల్ రంగంలో దూసుకెళ్తున్నారు. ఏక్తాకపూర్ మాటలు ఎంత ఘాటుగా ఉంటాయో.. ఆమె తీసే సినిమాలు, డిజిటల్ కంటెంట్ కూడా అంతే హాట్‌గా ఉంటాయి. వివాదాలు, విమర్శలు ఆమె కొత్తకాదు. ఆమె మరోసారి విమర్శల పాలైంది. బాలాజీ మోషన పిక్చర్స్ బ్యానర్‌పై తాజాగా ఆమె నిర్మించిన చిత్రం 'థ్యాంక్యూ ఫర్ కమింగ్'. భూమి ఫడ్నేకర్, షెహనాజ్‌గిల్ కీలక పాత్రధారులుగా నటించిన ఈ చిత్రానికి కరణ్ బూలానీ దర్శకుడు. ఏక్తాకపూర్, రియా కపూర్, అనిల్ కపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సెన్సార్ బోర్డ్ ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ నెల 6న విడుదలైంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఏక్తాకపూర్ ట్విట్టర్ వేదికగా ఖి జీనిట ం సెక్షన్ నిర్వహించారు. ఇందులో నెటిజన్లు ఆమెపై విమర్శల వర్షం కురిపించారు. 'నీ వల్ల ఎంతోమంది యువత చెడిపోతున్నారు. మంచి సినిమాలు చేయడం నేర్చుకో" అని పలువురు నెట్టింట కామెంట్ చేశారు. విమర్శలను ఇంచు కూడా లెక్క చేయని ఆమె తనదైన శైలిలో ఘాటుగా సమాధానం ఇచ్చింది. 'నువ్వూ, ఆ కరణ్ జోహార్ కలిసి చాలామందిని చెడగొడుతున్నారు', 'ఇండియాలో ఎంతోమంది విడాకులకు మీరు ఇద్దరే కారణం' అని ఓ నెటిజన కామెంట్ చేశారు. దీనికి 'ఓ అవునా' అని కామెంట్ చేశారు ఏక్తా కపూర్. అనంతరం మరో నెటిజన్.. 'దయచేసి మీరు అడల్ట్ సినిమాలు చేయడం మానండి' అని కోరగా, దీనిపై ఆమె వ్యంగ్యంగా కామెంట్ చేశారు. 'నో. నేనొక అడల్ట్. బోల్డ్ పర్సనని. కాబట్టి అడల్ట్ సినిమాలే చేస్తా' అని కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం ఏక్తాకపూర్, నెటిజన్లకు మధ్య జరిగిన సంభాషణ వైరల్‌గా మారింది.

## లియో సినిమాలో రామ్ చరణ్ ఉన్నాడా..!



లియో సినిమాలో రామ్ చరణ్ ఉన్నాడు అంటూ రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతూనే ఉంది. అయితే దీని మీద మాత్రం లియో యూనిట్ రియాక్ట్ అవడం లేదు. సినిమా దగ్గర పడుతుండడంతో ప్రమోషన్ పనుల్లో బిజీగా ఉన్నారు. ఇది అడిషనల్ ప్రమోషన్ కింద వాళ్ళు లెక్క కడుతున్నారు. సినిమాలో రామ్ చరణ్ ఉన్నాడా లేదా అనే విషయంపై వాళ్లు ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. లోకేష్ కనకరాజ్ కూడా దీని మీద సైలెన్స్ మైంటైన్ చేస్తున్నాడు. సినిమాకు ఎలాగూ ప్రమోషన్ వస్తుంది కాబట్టి.. అనవసరంగా మాట్లాడి దాని గురించి ఓపెన్ అవ్వడం ఎందుకు అనేది యూనిట్ ఆలోచన. వచ్చే అడిషనల్ పబ్లిసిటీ రాని అంటూ వాళ్ళు కూడా ఊరుకున్నారు. ముందు దీని గురించి చరణ్ ఫాన్స్ పెద్దగా పట్టించుకోకపోయినా కూడా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న కొద్ది నిజంగానే లియో సినిమాలో మెగా వారసుడు ఉన్నాడేమో అని ఆలోచనలు ఎక్కువైపోతున్నాయి. దానికి తోడు సోషల్ మీడియాలో కోబ్రా అనే క్యారెక్టర్ లో రామ్ చరణ్ నటిస్తున్నాడు అంటూ పోస్టర్స్ దర్శనమిస్తున్నాయి. ఈ విషయంలో పక్క ఇన్ఫర్మేషన్ ఏంటంటే.. సినిమాలో రామ్ చరణ్ లేడు.. కేవలం ప్రమోషన్ కోసం మాత్రమే కొంతమంది ఇలా ఫేక్ న్యూస్ స్ప్రెడ్ చేస్తున్నారు అనేది పక్కా వార్త. వచ్చే ఫ్రీ పబ్లిసిటీ ఎందుకు వదులుకోవాలి అంటూ లియో యూనిట్ కూడా ఏమీ మాట్లాడడం లేదు. అక్టోబర్ 19న ఈ సినిమా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తమిళనాడులో స్టాలిన్ గవర్నమెంట్ ఈ సినిమా ఆడియో ఫంక్షన్ కు పర్మిషన్ ఇవ్వలేదు. వచ్చే క్రౌడ్ కంట్రోల్ చేయలేము.. అందుకే ఫంక్షన్ పెట్టడం లేదు అంటూ దర్శక నిర్మాతలు ఏదో క్లారిటీ అయితే ఇచ్చారు.. కానీ అందులో రాజకీయ కోణాలు ఎక్కువగా వెతుకుతున్నారు అభిమానులు. అందుకే హైదరాబాదులో లియో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు దర్శక నిర్మాతలు. దీనికోసం ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే వెన్యూ ఎక్కడ అనేది మాత్రం ఇప్పటివరకు డిసైడ్ చేయలేదు. ఒకవైపు బాలకృష్ణ భగవంత్ కేసరి.. మరోవైపు రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాలు కూడా ఉండడంతో వాటి ఫంక్షన్స్ అయిపోయిన తర్వాతే లియో వేడుక ఉండొచ్చని ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా కూడా ఈ సినిమాపై తెలుగులో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఒకవేళ రామ్ చరణ్ నిజంగానే సినిమాలో ఉంటే మాత్రం కలెక్షన్స్ అదిరిపోతాయి.. లేకపోయినా కూడా విజయ్, లోకేష్ బ్రాండ్ ఇమేజ్ తో కలెక్షన్స్ మాత్రం కుమ్మేస్తాయి అనేది ట్రేడ్ అంచనా. ఈ సినిమాను తెలుగులో సితార ఎంటర్టైన్మెంట్స్ ఏకంగా 22 కోట్లకు కొన్నారు. దసరా సెలవులు భారీగానే ఉండడంతో పాజిటివ్ టాక్ వస్తే ఈ సినిమాకు 22 కోట్లు పెద్ద లక్ష్యం కాకపోవచ్చు. మొత్తానికి చూడాలి విజయ్ ఈ సినిమాతో ఏం చేస్తాడో..!

## యూత్ ను హుషారెత్తిస్తున్న హాట్ బ్యూటీ



మొదటి నుంచి కూడా నేహా శెట్టి హాట్ బ్యూటీగానే యూత్ నుంచి మార్కులు కొట్టేస్తూ వస్తోంది. పూరి జగన్నాథ్ ఒక హీరోయిన్ ను పరిచయం చేస్తున్నాడంటే ఆ హీరోయిన్ లో ఏదో ప్రత్యేకత ఉందని 'మెహబూబా' సినిమాతోనే యూత్ భావించింది. ఆ విషయంలో వాళ్లను ఎంత మాత్రం నిరాశపరచకుండా నేహా శెట్టి ముందుకు వెళుతోంది. తెల్లని మేనిఛాయతో .. నాజూకుదనంతో .. హాట్ లుక్స్ తో తొలి సినిమాతోనే కుర్రాళ్ల మనసులను రాజేసిన .. కాజేసిన బ్యూటీగా ఆమె పేరు తెచ్చుకుంది. అప్పటి నుంచి ఆ ఇమేజ్ ను నిలబెట్టుకుంటూ వెళుతోంది. 'డీజే టిల్లు' సినిమాలో పోషించిన 'రాధిక' పాత్ర ఆడియన్స్ కి ఒక రేంజ్ లో కనెక్ట్ అయింది. ఆ పాత్రకి ఆమె ఇచ్చిన గ్లామర్ టచ్ ను యూత్ అలా గుర్తుపెట్టేసుకుంది. ఇక రీసెంట్ గా వచ్చిన 'బెదురులంక 2012' .. 'రూల్స్ రంజన్' సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా, గ్లామర్ పరంగా నేహా శెట్టి తన జోరును చూపించింది. త్వరలో 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ద్వారా పలకరించడానికి రెడీ అవుతోంది. ఇక మరో వైపున లేటెస్ట్ ఫొటో షూట్ లతోను బిజీగానే ఉంది. అలా ఆమె నుంచి వచ్చిన పిక్స్ తోనే కుర్రాళ్ల కళ్లు ఇప్పుడు కాలక్షేపం చేస్తున్నాయి



## విరూపాక్ష తరహాలోనే మిస్టీరియస్ థ్రిల్లర్ సినిమాలో అఖిల్

కిక్, రేస్ గుర్రం లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలు తీసిన సురేందర్ రెడ్డి దర్శకత్వంలో వచ్చిన లేటెస్ట్ మూవీ ఏజెంట్. ఈ మూవీపై చాలా అంచనాలు పెట్టుకున్నాడు టాలీవుడ్ హీరో అఖిల్. స్పై యాక్షన్ థ్రిల్లర్ గా వచ్చిన ఈ సినిమా కోసం సిక్స్ ప్యాక్ చేసి సరికొత్తగా ట్రాన్స్ ఫార్మ్ అయ్యారు. తన కెరీర్ కి ఏజెంట్ ఒక మంచి బ్రేక్ ఇస్తుందని భావించారు. అయితే సినిమా ఫలితం నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత అఖిల్ నుంచి కొత్త సినిమా ప్రకటన ఇంకా రాలేదు. అయితే ఈ గ్యాప్‌లో ఓ రెండు కథలని లైన్ పెట్టారు అఖిల్. ఇందులో విరూపాక్ష ఫేం కార్తిక్ దండు దర్శకత్వంలో ఓ సినిమా వుంటుంది. విరూపాక్ష తరహాలోనే మిస్టీరియస్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉండబోతుంది. ప్రస్తుతం కథా చర్చలు జరుగుతున్నాయి. దాదాపు ఈ కాంబినేషన్ కుదిరినట్లే. బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తారు. త్వరలోనే దీనికిపై అధికారిక ప్రకటన రానుంది.

## గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న వెబ్ సిరీస్‌లో సుస్మితా సేన్



మాజీ మిస్ యూనివర్స్ సుస్మితా సేన్ ప్రధాన పాత్రలో నటించిన వెబ్ సిరీస్ ఆర్య. రామ్ మాధ్వానీ దర్శకత్వం వహించాడు. డ్రగ్స్ మాఫియా చుట్టూ తిరిగే కథతో వచ్చిన ఈ వెబ్ సిరీస్ డిస్నీ+ హాట్‌స్టార్‌లో 2020లో విడుదలై ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ దక్కించుకుంది. ఇక ఇప్పటికే ఈ వెబ్ సిరీస్ నుంచి రెండు సీజన్లు రాగా.. మంచి రేటింగ్స్‌తో హాట్‌స్టార్‌లో టాప్ టెన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. దీనికి కొనసాగింపుగా ఆర్య 3 సీజన్ వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ గమనిస్తే.. ఈ కొత్త సీజన్‌లో ఆర్య (సుస్మితా సేన్) డ్రగ్స్ మాఫియా నుంచి తన పిల్లలను, తనను రక్షించడానికి ఏదైనా చేయటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. తొలి సీజన్‌లో డ్రగ్స్ మాఫియాలో ఇరుక్కొని ఆమె భర్త చనిపోతాడు. ఇక మాఫియా నుంచి తన ఫ్యామిలీని కాపాడుకోవడం కోసం సుష్మిత చేసే ప్రయత్నాలు రెండో సీజన్‌లో చూడొచ్చు. ఇక మూడో సీజన్‌లో సుస్మితా అండర్ వరల్డ్ గ్యాంగ్‌స్టర్‌గా ఎదగనున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది.

ఇక మెదటి రెండు సీజన్లను వినోద్ రావత్ , సందీప్ మోడీ, కపిల్ శర్మ దర్శకత్వం వహించగా ఈ కొత్త సీజన్‌కు రామ్ మాధ్వానీ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్నా ఈ సిరీస్‌లో సుస్మితా సేన్‌తో పాటు వికాస్ కుమార్, అంకుర్ భాటియా, సికందర్ ఖేర్, నమిత్ దాస్, మాయా సరావ్, సోహైలా కపూర్, జగదీష్ రాజ్‌పురోహిత్, విశ్వజీత్ ప్రధాన్ తదితరులు ప్రధాన పాత్రాలు పోషిస్తున్నారు.

# విశ్వనగరంలో విషాద ఛాయలు

## సైలెంట్ గా సైనేడ్‌తో చంపిన కసాయి తండ్రి

- బోయిన్ పల్లి, బోరబండలో బలవన్మరణాలు, బస్తీల్లో విషాద ఛాయలు.
- అర్ధరాత్రి పసిపిల్లల ప్రాణాలు తీసిన కర్కసతండ్రి.
- వృత్తి పనిలో ఉపయోగించే విషరసాయనంతో ప్రాణాలు తోడిన ఇంటి పెద్దదిక్కు.
- ప్రభుత్వ ఉద్యోగం పేరిట "10" లక్షలు దొచిన దొంగ ఎవరు.?
- అసలు సంజీవ్ రావు ఎవరు.?
- మేనమామకు మేసేజ్ ద్వారా సమాచారం ఇచ్చిన శ్రీకాంత్ చారి.?
- "9100804546"ఈ నెంబర్తో కేసు చిక్కుముడి వీడుతుంది అంటున్న కుటుంబ సభ్యులు.
- శ్రావ్య "7", స్రవంతి "8" చురుకైన పిల్లలు.. కాలనీ వాసులు.
- బోరబండలో విషాద ఫ్యామిలీ సూసైడ్ కలకలం..
- బోరబండ రాజ్ నగర్ లో ఇద్దరు పిల్లలతో సహా తల్లి ఆత్మహత్య
- కుటుంబ కలహాలతో టిచర్ ఇద్దరు పిల్లలను చంపి తానూ ఆత్మహత్య చేసుకుంది









**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** విశ్వనగరమంటూ ప్రపంచ స్థాయిలో ఖ్యాతిని గాంచిన హైదరాబాద్ మహానగరం. ప్రస్తుతం ఆత్మహత్యలకు వేదికగా మారుతుందని చెప్పకనే చెబుతున్నాయి కొన్ని సంఘటనలు.అభివృద్ధిలో నెంబర్ వన్ గా ముందుకు దూసుకుపోతున్న నగరంతో సాహసం చేయలేకపోతున్న పెదమధ్యతరగతి ప్రజలు.ఏ కుటుంబ తీసుకున్న ఆర్థిక ఇబ్బందులతో బలవ న్మరణానికి చేరువైతున్నారు. నిన్న ఒకే రోజే నగరంలో రెండు ప్రాంతాల్లో వివిధ కారణాల వల్ల రెండు కుటుంబాల పెద్దలతో పాటు బలవంతంగా పసి ప్రాణాలను తొడేసిన తల్లి, దండ్రి.ఈ నేపధ్యంలో నిన్న బోరబండ రాజ్ నగర్ లో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు జ్యోతి (31) కుటుంబ కలహాల వల్ల తన కుమారులు ఆదిత్య (2) అర్జున్ (4) పాలల్లో విషం కలిపి తాగించింది.అనంతరం ఆమె కూడా పాలు తాగి ఆత్మహత్య కు పాల్పడింది. మరో సంఘటన సికింద్రాబాద్ బోయిన్ పల్లి భవాని నగర్ లో కసాయితండ్రి ఇద్దరుకూతుళ్లకు విషప్రయోగం చేసి తానుకూడా చనిపోయాడు.వివరాల్లోకి వెళ్తే బోయిన్ పల్లి భవాని నగర్ లో గత ముప్పై ఏళ్లుగా నివాసం ఉంటున్న శ్రీకాంత్ చారి.తన తండ్రికి ఇద్దరు సంతానం.తల్లి జయమ్మ చిన్న కుమారుడు వద్దే ఉండగా ,ఘట్కేశ్వర్ లో పెద్ద కొడుకు మధుచారి, ఆయన సతీమణి అక్షయ, కూతురు అమ్ములు.ఈ మధ్య నే వీరికి ఉన్న చిరాస్థి విక్రయించగా వచ్చిన డబ్బుల్లో "12"లక్షల రూపాయలు శ్రీకాంత్ చారి సోదరుడు మధుచారికి అందజేశారు. మిగిలిన డబ్బుతో వ్యాపారం చేద్దాం అనుకునేలోపు సదరు వ్యక్తి "సంజీవ్ రావు"ఎంట్రీ ఇచ్చాడు.శ్రీకాంత్ చారికి ఎడమ చెయ్యి 1998లో వృత్తి పనిలో పోగొట్టుకున్నట్లు సమాచారం.ఇక అప్పటి నుంచి కుల వృత్తి పనిలో భాగంగా పని చేసుకుంటున్నాడు.గత కొంతకాలం క్రితం చిరాస్థి విక్రయించగా వచ్చిన డబ్బులు. సదరు వ్యక్తి సంజీవ్ రావు "వికలాంగుల" కొటలో ప్రభుత్వ ఉద్యోగం పొందొచ్చని , అలాగే ఉన్నత అధికారులకు''10'' లక్షలు రూపాయలు అప్పజెప్పుతే ఉద్యోగం గ్యారెంటీ అనడంతో శ్రీకాంత్ చారి ఏమి ఆలోచించకుండా "8" లక్షల రూపాయలు సంజీవ్ రావు చేతులో పెట్టినట్టు సమాచారం.దీనికి ప్రత్యేక సాక్ష్యం సొంత మేనమామ వెంకటేష్ చారి, నిన్న ఉదయం సంఘటన స్థలం నుంచి సంజీవ్ రావు కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా "12" గంటల వరకు వస్తున్నట్లు తెలిపాడమే కాకుండా ఎనిమిది లక్షల రూపాయలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారని ఆయన అన్నారు.కాలనీ వాసులు తెలిపిన సమాచారం మేరకు మొన్న రాత్రి "1:30"గంటలకు మిద్దె మీద బలవంతంగా పెద్ద కూతురు స్రవంతి,రెండో కూతురు శ్రావ్య కి తన వృత్తిలో ఉపయోగించే సైనెంట్ని ఇద్దరు కూతుళ్లకు తాగించాడు. తర్వాత భార్యా మౌనికకి కూడా బలవంతంగ నోటి దగ్గర పెట్టబోతుంటే తప్పించుకుని కిందికి పరుగులు తీసింది మౌనిక.తృటిలో తప్పించుకున్న భార్యను వదిలి శ్రీకాంత్ చారి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.ఉదయం శ్రీకాంత్ చారి భార్య మౌనిక ఫిర్యాదుతో వెలుగు చూసిన ఆత్మహత్య సంఘటన.వెంటనే సంఘటన స్థలానికి బేగంపేట ఏసిపి రామలింగరాజు, బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి, ఎస్సై నాగేంద్ర బాబు, సిబ్బంది చేరుకుని, క్లూస్ టీం కి సమాచారం ఇచ్చారు.రెండు గంటల పాటు క్లూస్ టీం సేకరించిన ఆధారల అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు బోయిన్ పల్లి పోలీసులు.ఏదేమైనా ఈ సంఘటన స్థానికులను కలచివేసింది.అల్లారు ముద్దుగా ఉండే పసిపిల్లలను ప్రాణాలు తీయడానికి చేతులు ఎలా వచ్చాయి అని వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తల్లి జయమ్మ వివరణ మరోలా ఉంది.ఎప్పుడు పిల్లలు, కోడలు మొదటి అంతస్తులో



పడుకునే వాళ్ళని,కానీ మొన్న రాత్రి ఇద్దరు మనవరాళ్లు కొడుకు శ్రీకాంత్ చారి కలిసి మేడమీద గదిలో పడుకున్నారు.అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించింది అన్నారు జయమ్మ.అంతకుమించి తనకేమీ తెలియదని పోలీసుల విచారణలో వెల్లడైంది.

### బోయిన్ పల్లి ఇన్స్పెక్టర్ వివరణ:

బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ కి ఉదయం ఓ ఫిర్యాదు రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్నాం, శ్రీకాంత్ చారి, ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య చేసుకున్నారు.శ్రీకాంత్ చారి సతీమణి మౌనిక షాక్ లో ఉన్నందున చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించాము, ఆమె ఇచ్చే సమాచారమే కేసు చిక్కుముడి వీడుతుంది.అలిగే క్లూస్ టీం ఆధారాలు సేకరించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోందని ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి తెలిపారు. బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం: శ్రీకాంత్ చారి స్వతహాగా మంచి వ్యక్తి, మొన్నీమధ్య విశ్వకర్మ జయంతి రోజున భవానీ నగర్ కి వెళ్లినప్పుడు, చాలా చురుకుగా కన్పించాడు. ఉదయం టివిలో వార్త విని షాక్ అయ్యాను.దయచేసి బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న ప్రజలకు నా విజ్ఞప్తి ఎవ్వరూ ప్రాణాలను తీసుకోవద్దు.ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే మా దృష్టికి తీసుకురాండి, అంతేగానీ చిన్ని చిన్ని సమస్యలకు పసిపిల్లల ప్రాణాలు, ఇంటి పెద్దలు బలవన్మరణాలు చేసుకోకూడదు.

# కేసీఆర్ ఫోకస్ ఆ మూడింటిపైనే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగడంతో అన్ని రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలలో ఎలాగైనా సత్తా చాటాలని, తెలంగాణలో తమ పార్టీ జెండాను ఎగురవేయాలని శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే రెండు దఫాలుగా అధికారాన్ని కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మళ్లీ ఈసారి కూడా తెలంగాణ రాష్ట్రంలో విజయకేతనం ఎగురవేయాలని భావిస్తోంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎన్నికలపై ప్రధానంగా దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. అధికార బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నం చేస్తుంటే, సంక్షేమం, అభివృద్ధి నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రజల మద్దతును కూడగట్టాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది.ఇక ఇదే సమయంలో మూడు అంశాల పైన సీఎం కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించి త్రిముఖ వ్యూహంతో వెళుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా తామే ఉన్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీని బలహీనపరచడం కోసం ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నుండి కానీ, బిజెపి నుండి కానీ బలమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునేందుకు చేరికలపైన ప్రధానంగా దృష్టి సారించాలని బీఆర్ఎస్ అధినేత పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కుల సమీకరణల ఆధారంగా కూడా కొంతమందిని పార్టీలోకి చేర్చుకోవాలని, కాంగ్రెస్ పార్టీ బలహీన పడేలా ఆ పార్టీ నుండి చేరికలు ఉండాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ లో పలువురు కీలక నాయకులు అసంతృప్తితో ఉన్నారని గుర్తించిన కేసీఆర్ వారిని బుజ్జగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ ను, హరీష్ రావును రంగంలోకి దింపి అసంతృప్త నేతలను పిలిపించి, చర్చలు జరిపి వారిని బుజ్జగిస్తున్నారు.ఎన్నికలలో పార్టీ కోసం పని చేసేలా వారిని అనునయించి అసంతృప్తి లేకుండా బుజ్జగింపుల పర్వానికి శ్రీకారం చుట్టి, పార్టీ నుండి బయటకు ఎవరు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక సీఎం కెసిఆర్ ఫోకస్ చేస్తున్న మరో ముఖ్యమైన అంశం హామీలు. ఎన్నికల సమయంలో ప్రతి పార్టీ మేనిఫెస్టోల పేరుతో ఉచిత హామీల వర్షం కురిపిస్తుంది. ఈనెల 15వ తేదీన బీఆర్ఎస్ పార్టీ కూడా మేనిఫెస్టోను ప్రకటించనున్న నేపథ్యంలో ప్రజలకు ఉచితాల హామీలను ఇవ్వనుంది. ఇక మరోవైపు పార్టీని మూడోసారి అధికారంలోకి తీసుకువచ్చే వారికి అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవులను ఇస్తామని హామీ ఇచ్చి, వారిలో ఉత్సాహాన్ని నింపి ఎన్నికల కురుక్షేత్రం లోకి వారికి దింపే ప్రయత్నం చేస్తున్నారు కెసిఆర్. మొత్తంగా ఈ మూడు అంశాల పైన ప్రధానంగా దృష్టి పెట్టిన కెసిఆర్ మళ్ళీ అధికారంలోకి రావడం పక్కా అని భావిస్తున్నారు.

## చంద్రబాబు ప్రాణాలకు ముప్పు : నారా బ్రాహ్మిణి



**అమరావతి(ప్రశ్న న్యూస్):** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ప్రస్తుతం రిమాండ్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని చంద్రబాబు కోడలు నారా బ్రహ్మణి ట్విట్టర్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబును అపరిశుభ్రమైన జైల్లో నిర్బంధించడం హృదయవిదారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చంద్రబాబు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. చంద్రబాబు క్షేమం గురించి వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేసినందున ఆయనకు తక్షణ వైద్య సహాయం అవసరమన్నారు. చంద్రబాబుకు సకాలంలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు 5 కేజీల బరువు తగ్గడం ఆయన కిడ్నీలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి కుటుంబసభ్యులమంతా తీవ్ర ఆందోళన చెందుతున్నామని నారా బ్రహ్మణి ట్వీట్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు ఒక్కొక్కటిగా కేసుల్లో ఊరట లభిస్తోంది. అంగళ్లు కేసులో చంద్రబాబుకు నేడు (శుక్రవారం) ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట దక్కింది. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. లక్షరూపాయలు పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది. కేసులో ఉన్న నిందితులందరూ రూ.లక్ష చొప్పున పూచీకత్తు చెల్లించాలని ఆదేశించింది. కాగా.. మొన్న రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో చంద్రబాబుకు హైకోర్టులో తాత్కాలికంగా స్వల్ప ఉపశమనం లభించింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంటుపై విచారణ ప్రక్రియను న్యాయస్థానం ఈ నెల 16 వరకూ నిలుపుదల చేసింది. పీటీ వారెంటు విషయంలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని ఏసీబీ కోర్టుకు స్పష్టం చేసింది. పీటీ వారెంటు విధానంలో తప్ప జ్యుడీషియల్ కస్టడీలోఉన్న పిటిషనర్‌ను నేరుగా అరెస్టు చేసే ఉద్దేశం లేదని సీఐడీ తరఫున అడ్వకేట్ జనరల్(ఏజీ) ఎస్.శ్రీరామ్ లిఖితపూర్వకంగా సమర్పించిన హామీని న్యాయస్థానం రికార్డుచేసింది. విచారణను16వ తేదీకి వాయిదా వేసింది. ఇక నేడు అంగళ్లు కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ లభించడంలో టీడీపీ శ్రేణులు ఆనందంలో మునిగి తేలుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు వేర్వేరు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లకు సంబంధించి నేడు (శుక్రవారం) కీలక విచారణలు జరుగుతున్నాయి. అంగళు అల్లర్ల కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తూ ఏపీ హైకోర్ట్ ఆదేశాలిచ్చిన నేపథ్యంలో మిగతా కేసులో ఏం జరగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్, వాదనలు, కోర్టు వెలువరించబోయే తీర్పు సర్వత్రా ఉత్కంట నెలకొంది.

# ఉన్నత న్యాయస్థానంలో రాగిరి హారిక కు ఊరట

- ఊహాకందని ఊరట.ఆరటంలో అస్మదీయులు. - నాలుగు రోజుల్లోనే తానేంటో నిరూపన!
- కొన్ని ఘడియల్లోనే మన,పరాయిలు ఎవరో అర్థమైంది హారిక.

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో రోజుకో మలుపు తిరుగుతోంది చైర్ పర్సన్ అంశం.నాలుగు రోజులు క్రితం డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ సంచాలకులు బోయిన్ పల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారికను వోల్డోలో పెడుతున్నట్లు జీవో జారీ చేసిన విషయం విదితమే.కానీ ఈ మధ్యలో చోటు చేసుకున్న పరిణామాలు చూస్తుంటే కంటోన్మెంట్ నియోజకవర్గం భారసా నేతలే కాదు , రాజకీయ నిపుణులు కూడా ఆశ్చర్యానికిలోనయ్యారు.విశ్వసనీయ సమాచారం మేరకు ఓ సందర్భంలో (ఛైర్మన్ హొదా) వేలం పాట కూడా పెద్ద ఎత్తులో జరిగినట్లు తెలిసింది.పాపం అభం శుభం తెలియని చైర్ పర్సన్ రాగిరి హారిక ఏం జరుగుతుంది అర్థం కాక నిర్ధగ్యపోయారు.ఇలా కాదు అందరికీ కనువిప్పు చేయాల్సిందే అని ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు .రెండురోజులు కాలవ్యవధిలోనే ఊరట లభించడం, డెబ్ల్యూ.పీ.నెంబర్: 28830/23 "కోర్టు స్టే"ఇవ్వడం, పూర్వం ఎలా అయితే చైర్ పర్సన్ గా కొనసాగరో,అదే విధంగా బోయిన్ పల్లి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గా కొనసాగాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.ఈ తీర్పు వెలువడడంతో అస్మదీయుల ఆసలపల్లకిలో నీళ్ళు చల్లనంత పనైంది.కానీ మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక ఆనంద్ బాబు బిఆరెఎస్ పార్టీ కి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో, అంకితభావంతో పనిచేస్తానని, అలాగే, రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత తరుపున ప్రచారంలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి నా వంతు బాధ్యతగాకృషి చేస్తామన్నారు. అదిగాక భగవంతుడు మరో అవకాశం ఇచ్చినందుకు బోయిన్ పల్లి మార్కెట్ యార్డును రాష్ట్రంలో ఉన్న "193"మార్కెట్లకి అతీతంగా తయారు చేయడమే కాకుండా మార్కెట్ ఫీజు ఈ సంవత్సరం అత్యధికంగా వసూల్ అయ్యే వరకు అహర్నిశలు శ్రమించి పార్టీ పెద్దల ఆశీస్సులు పొందుతానన్నారు.ఈ సంవత్సరం ఫిబ్రవరి ఆరో తేదీన పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి బోయిన్ పల్లి మార్కెట్ లో దశల వారీగా మార్పులు చోటు చేసుకున్న విషయం అందరికి తెలిసిందే.ఇక ముందు కూడా ఊహించని రీతిలో యార్డు తీర్చిదిద్దుతామన్నారు బోయిన్ పల్లి మార్కెట్ చైర్ పర్సన్ రాగిరి హారిక.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588